

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 16 ఫిబ్రవరి 2026

పేజీలు 11




## అశ్వవాహనంపై కల్కి అవతారంలో కల్యాణ శ్రీనివాసుడు

వివరాలు 2లో









## శివనామస్మరణతో మార్మోగిన శ్రీకాళహస్తి

### భక్తులకు కనువిందు పుష్పాల డెకరేషన్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం ఇంద్ర విమానంపై స్వామి, అమ్మవార్లు గ్రామోత్సవం ద్వారా భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా పుష్పాలతో వివిధ రకాలు అలంకరణలో భక్తులకు కనువిందు చేయడం జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా వివిధ రకాల పుష్పాలతొ అలంకరణలు చేశారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట మిగతా 2లో..



నిబంధనలు పాటించరు..
వీరిపై నిఘా అసలే ఉండదు..



## తాకట్టు.. మార్వాడీల కనికట్టు..

**దొంగ బంగారాలు, చైన్ స్నాచింగ్ వంటి మార్పిడికి అడ్డా ఈ (మార్వాడీల కుదవ వ్యాపారం).**

**కొరవడిన నిఘా... వడ్డీ వ్యాపారుల దగా**

**పట్టణంలో నిరుపేదల విలువైన వస్తువులే వీరి పెట్టుబడి**

**రేణిగుంట మేజర్ న్యూస్:**
రేణిగుంట పట్టణంలో, మండల రూరల్ ప్రాంతాలలో మార్వాడి వడ్డీ వ్యాపారుల (పవన్ బ్రోకర్) ఆగడాలు రోజురోజుకి తార స్థాయికి చేరిపోతున్నాయి. నిరుపేదలు, నిరక్షరాస్యులు బ్యాంకు ఖాతాలు లేనివారే వీరి ఖాతాదారులు. రోజువారీ కూలీలనే లక్ష్యంగా చేసుకుని వారి వైద్య ఖర్చుల అవసరాల్ని, కుటుంబ ఆర్థిక అవసరాలను, పిల్లల చదువుల అలాంటివి ఆసరా చేసుకొని రేణిగుంట పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో మార్వాడి వ్యాపారాలు జోరు మూడు పువ్వులు ఆరు కాయలు అన్న పందాగా సాగుతోంది.

పేదల దగ్గర ఉన్న కొద్దో గొప్ప వస్తువులు బంగారు వెండి వస్తువులపై అధిక వడ్డీ వసూలు చేస్తూ రుణాలు ఇస్తూ పేద ప్రజలను అమాంతం తోడేస్తున్నారు. మీరు వద్ద వస్తువులు తాకట్టుపేరుతో వారి అవసరాలను ఆసరాగా చేసుకుని మూడు నుంచి ఐదు రూపాయలు వరకు వడ్డీలు రూపంతో ముక్కు పిండి వసూలు చేస్తూ వీరి వ్యాపారాన్ని 'మూడు పువ్వులు ఆరు కాయలు' అన్న చందంగా చేసుకుంటూ అధిక వడ్డీతో రేణిగుంట పట్టణంలో పీల్చుకు తింటున్నారు.




## ఐరాల తహసీల్దార్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ పెత్తనం

- విఆర్ఓ, విఆర్ఏ లపై జూనియర్ అసిస్టెంట్ వివక్షత
- తాహిశీల్ధార్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్‌దే పెత్తనం
- బిల్లులు కోసం బ్రతిమాలిన జాలి లేదు
- జీతాలు పెట్టమంటే నాకు ఇష్టం వచ్చినప్పుడు పెడతానంటూ సమాధానం
- 15 రోజులు గడిసిన జీతాలు కోసం పడిగాపులు
- మీరేమైన దొరలా.. నాతో పెట్టుకుంటే ఉద్యోగాలు ఊడతాయి
- నెలసరి మామూళ్లు ఇవ్వలేదని కక్ష సాధింపు
- విధులకు సకాలంలో హాజరుకాని జూనియర్ అసిస్టెంట్
- విఆర్ఓ, విఆర్ఏలపై జూనియర్ అసిస్టెంట్ దౌర్జన్యం
- సకాలంలో జీతాలు, బిల్లులు చెల్లించాలంటూ విఆర్ఓ విఆర్ఏల విజ్ఞప్తి

**ఐరాల, మేజర్‌న్యూస్**
ఐరాల మండల కేంద్రంలో ఉన్న తహశీల్ధార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న నాగేంద్ర మానసిక వేధింపులు నుంచి చిత్తూరు జిల్లా కలెక్టర్ గారు కాపాడాలని ఐరాల మండలంలో పలువురు విఆర్ ఓ ,విఆర్ఏలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఐరాల మండల తహశీల్ధార్ కార్యాలయంలో తహశీల్ధార్ గా లోకేశ్వరి, సూపర్ డెంట్ ,సీనియర్ అసిస్టెంట్ పోస్టులు కాళీ, జూనియర్ అసిస్టెంట్ గా నాగేంద్ర, డిప్యూటీ తహశీల్ధార్‌గా ఢిల్లీఫ్ కుమార్, మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్ సంతోష్, మండల సర్వేయర్ బి.గోపి, మిగతా 2లో..

# ఐరాల తహిశీల్ధార్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ పెత్తనం

కంప్యూటర్ ఆఫరేటర్ గా తిరుమలేష్ ,అటెండర్ గా వరలక్ష్మి లు విధులు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా 18 వి ఆర్ ఓ లు,30 మంది విఆర్ ఎలు అందులో 5మంది మహిళ విఆర్ఓలు, 19 మంది వి ఆర్ ఏ లు గా విధులు నిర్వహిస్తు న్నారు. అయితే తహశీల్ధార్ కార్యాలయ సిబ్బంది కి, విఆర్ఓ, విఆర్ఎలకు నెలసరి జీతాలు, తహశీల్ధార్ కార్యాయానికి సంభందించి న ప్రతి బిల్లులు జూనియర్ అసిస్టెంట్ నాగేంద్ర పెట్టాల్సిన బాధ్యత ఉంది. అయితే జూనియర్ అసిస్టెంట్ నాగేంద్ర ఇష్టారాజ్యంగా పెత్తనం చాలాయిస్తూ న్నారని విఆర్ ఓ విఆర్ ఏ లు విమర్శించారు. గతంలో ఐరాల మండల తహశీ ల్ధార్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ గా విధు లు నిర్వహించిన వారు ప్రతినెల 25 వతేది జీతా లు పెట్టితే ప్రతి నెల 1నుంచి 5 వ తేదిలోపల జీతాలు వస్తే తమ కుటుంబ అవసరాలకు ఉపయోగించు కొనేవారని వారు ఆవేదన వ్యక్తంచేశారు.. ప్రస్తుతం జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న నాగేంద్ర గత ఐదు నెలలుగా తిరుపతి నుంచి ఐరాల వచ్చి జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తు న్నారు తహశీల్ధార్ కార్యాలయ సిబ్బంది , వి ఆర్ ఓ లు,విఆర్ ఎలు జీతాలు తోపాటు బిల్లులు సైతం సకాలంలో పెట్టడం లేదని తెలిసింది. జీతాలను సకాలంలో పెట్టడం లేదని ప్రశ్నించితే నన్నే అడగతారా నాకు ఇష్టం వచ్చినప్పుడు నేను జీతాలు ,బిల్లులు పెట్టతానని మీకు దిక్కుఉన్నచోట చెప్పుకోండి అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. లేదంటే మీఉద్యోగలు లేకుండా చేస్తానని బెదిరిస్తున్న దని వారు ఆవేదన వ్యక్తంచేశారు. మహిళ వి ఆర్ ఓ లు,మహిళ విఆర్ ఎలు అనికూడా చూడ కుండా అసభ్యక రంగా మాట్లాడడం,మనోభావాలు దెబ్బతినే విదంగా ప్రవర్తించి మానసికంగా వేధిస్తున్నారని వారు వాపోతున్నారు. ప్రతి నెల మామూళ్లు ఇవ్వలేదని మనసులో పెట్టుకొని విఆర్ ఓ,వి ఆర్ ఎలను తక్కువగా చేసి మాట్లాడుతున్నారని సర్వత్రవిమర్శనలు వినిపిస్తున్నాయి. తాము ప్రతి నెల జీతాలు పై ఆధారపడి జీవిస్తున్నామని జీతాలు పేరుతో అధిక వడ్డీలకు అప్పులు చేసిన జూనియర్ అసిస్టెంట్ నిర్లక్ష్యం వైఖరి అవలంభించడం వలన వడ్డీ వ్యాపారస్తులు సకాలంలో వడ్డీలు,అసలు వడ్డీలు చెల్లించలేద గోడవులు చేస్తున్నారని వారుఆందోళన వ్యక్తం చేశారు. తహశీల్ధార్ కార్యాలయ సిబ్బంది, వి ఆర్ ఓ, విఆర్ ఏ లకు సకాలంలో జీతాలు రాక పోవడంచేత అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటు న్నామని అన్నారు. జూనియర్ అసిస్టెంట్ నాగేంద్ర తహిశీల్ధార్ తరహాలో పెత్తనం చేస్తున్నారని తెలిసింది. తహిశీల్ధార్ కార్యాలయం సిబ్బంది ,విఆర్ ఓ,వి ఆర్ ఎలు తమ గోడు ఎవరికైనా చెప్పుకుంటే ఉద్యోగానికి ముప్పు వస్తోందని భయపడి బహిరంగంగా ముందుకు రాలేకపో తున్నామని వారు ఆవేదన వెళ్ల బుచ్చారు. జూనియర్ అసిస్టెంట్ నవేంద్ర విధినిర్వాహణలో సెల్ ఫోన్లో కాలక్షేపం చేస్తుంటాని తెలుస్తోంది.

జూనియర్ అసిస్టెంట్ వేధింపులు భరించ లేకుండాకార్య లయ సిబ్బంది, వి ఆర్ ఓ ,విఆర్ దీర్ఘకాలిక సెలవులు పెట్టాలని ఆలోచిస్తున్నట్లు తెలిసింది. అంతే కాకుండా జూనియర్ అసిస్టెంట్ ఒక మహిళ వి ఆర్ ఏ సాయయంతో జూనియర్ అసిస్టెంట్ ఆగడాలు అంతులేకుండా పోతున్నాయని తెలిసింది. కావున చిత్తూరు జిల్లా కలెక్టర్ గారు స్పందించి ఐరాల మండల తహశీల్ధార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ నాగేంద్ర పై సమగ్రవమైన విచారణ జరిపించి జూనియర్ అసిస్టెంట్లు ఆగడాలకు కళ్ళెం వేసి మానసిక వేదింపులు నుంచి కాపాడాలని పలువురు వి ఆర్ ఓ ,వి ఆర్ ఏ లు కోరుతున్నారు.

## నానాజికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



**గూడూరు, మేజర్‌న్యూస్** తెలుగుదేశం నాయకులు పెంచలకోన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ తానంకి నానాజీకి పెద్దెత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఉదయం జ్యోతి వే బ్రిడ్జి వద్ద మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి ఆద్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బూదనం సాగునీటి సంఘం అధ్యక్షులు సూరపనేని రామచంద్రరావు మాట్లాడుతూ నానాజీ లాటంఇ నాయకులు ఈ ప్రాంతానికి ఎంతైనా అవసరం ఉందన్నారు. తనను కలసే నాయకులకు తలలో నాలుకలా ఉంటూ చేసే పనులు చేయిస్తూ సహాయ సహకారాలే అందిస్తున్నారన్నారు. అంతకు మునుపు తిక్కవరం గ్రామానికి చెదిన నల్లిబోయిన చంద్రశేఖర్ నానాజి జన్మదినం సందర్భగంఅ డేనియల్ చిల్డ్రన్స్ హోం నందు కేక్ కట్ చేసి చిన్నారులతోటి అల్పాహారం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో లైవ్‌స్టాక్ డైరెక్టర్ లీలావతి, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లునాయుడు, జానకిరామిరెడ్డి, సతీస్‌యాదవ్, యశ్వంత్, సతీష్‌రెడ్డి, బిసిసెల్ అధ్యక్షులు కుమార్‌యాదవ్, మునిశేఖర్‌గౌడ్, పగడాల శ్రీనివాసులురెడ్డి, సురేంద్రరెడ్డి, పొణక వేణుగోపాల్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, మేగనూరు వెంకటకృష్ణయ్య, ఏడుకొండలు, ప్రదీప్‌నాయుడు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరు డిఎన్‌ఆర్ కమ్యూనిటీ హాల్‌లో సింహపురి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆదివారం నిర్వహించి న కార్యక్రమంలో డాక్టర్ జనార్ధన్ రెడ్డి, డాక్టర్ రోహిణిలు అం దించిన ఆర్థిక సహకారంతో పేదలకు నెలకు సరిపడా సరు కులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సనత్ కుమార్ రెడ్డి, మండి శ్రీనివాస రెడ్డి, బండి ధనంజయ రెడ్డి, ప్రజేంద్ర రెడ్డి, యరమాక కృష్ణారెడ్డి, హరినాద్ రెడ్డి పాల్గొన్నారు.



## కోగిలి శివాలయంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు

### ముస్లింల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు





**చిట్టమూరు మేజర్ న్యూస్** మతసామరస్యానికి ప్రతీకగా హిందూ, ముస్లిం లు ఒక్కటై చిట్టమూరు మండలంలోని కోగిలిలో నిర్మించిన శివాలయంలో ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకుని ప్రత్యేక పూజలను భక్తిశ్ర ద్ధలతో అత్యంత వైభవంగా నిర్వ హించారు. ఆల యాన్ని విద్యుత్ దీపాలంకరణలు, ప్రత్యేక పుష్పాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అభిషేకాలు, ప్రత్యేక పూజలు,అన్నదాన కార్యక్రమా లను నిర్వహించారు.పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించు కున్నారు. భక్తులకు తీర్థప్రసా దాలు పంచిపెట్టారు.మతాల మధ్య చిచ్చు ంగుతోంది. హిందూ వర్సెస్ ముస్లిం వివా దాలు ముదురుతున్నాయి.హింస చెలరేగు తోంది. ఒకరికి మరొకరు శత్రువులుగా చూసుకుంటున్నారు. ఇలాంటి విద్వేష పూరిత పరిస్థితుల్లో మండలంలోని కోగిలి ముస్లింలు ఆదర్శంగా నిలిచారు.పరమత సహనం,హిందూ ముస్లిం భాయి భాయి, మనుషులంతా ఒకటేనని వసు దైక కుటుంబమని చాటారు. కడప,కసుమూరు దర్గాలో హిందువులే కనిపిస్తుం టారు.కానీ హిందూ ఆలయా లకు వెళ్లే ముస్లింలు అత్యంత అరదు.కానీ మండలంలోని కోగిలిలో ముస్లింలు హిందు వులు ఒకటై శివాల యాన్ని నిర్వహించి, ఏటా ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహిస్తారు. రాజకీయాలు, చిచ్చులు లేని గ్రామాలు ఉండవు గానీ మహాశివరాత్రి విషయంలో మాత్రం అందరూ ఒకటై ఉత్సవా లను అత్యంత వైభవంగా ఆనవాయితీగా కొనసాగి స్తున్నారు. మహాశివరాత్రి పర్వదినం వస్తుందంటే ఆ గ్రామంలో పండగ వాతా వరణం కనిపిస్తుంది. మతాలకతీతంగా హిందూ ముస్లింలు ఒక్కటేనని కార్యక్ర మాలను నిర్వహిస్తారు. అభిషేకాలు, పూజలు, అన్నదానాల్లో పాలుపంచు కుంటారు. మతసామరస్యానికి ప్రతీకగా కోగిలిలోని శివాలయం ప్రత్యేకతను సంత రించుకుంది. అందరి దేవుళ్ళు గొప్పవా రేనని విశ్వాసానికి మతం లేదని నమ్మి ప్రత్యేక పూజలు, అభిషేకాలు కార్యక్రమ ములో పాల్గొంటున్నట్లు తెలిపిన పలువురు ముస్లిం సోదరులు మహాశివరాత్రి ఉత్సవాల్లో శివుని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తామన్నారు.

## ఎమ్మెల్యేను కలసిన మున్సిపల్ ఏఈ



**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని పలమనేరు మున్సిపల్ ఏఈ స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఏపీ టిడ్కోలో పనిచేస్తున్న శిరీష బదలిపై పలమనేరు ఏఈ గా రావడం జరిగింది. దీంతో విధుల్లో చేరిన అనంతరం మొదటిసారి స్థానిక ఎమ్మెల్యేను ఆమె కలసి పుష్పగుచ్ఛం అందజేసి పరిచయం చేసుకున్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమెకు సూచించారు.

## కొత్రేపల్లి కాలభైరేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా రెవెన్యూ అధికారి



**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్** మండల పరిధిలోని తీర్థం -కొత్రేపల్లి మధ్యలో వెలసిన శ్రీ కాలభైరేశ్వర స్వామిని శివరాత్రి పర్వదినమును పురస్కరించుకొని జిల్లా రెవిన్యూ అధికారి మోహన్ కుమార్ కుటుంబ సామెతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ ధర్మకర్త రాజరెడ్డి, ఆలయ అభివృధి కమిటీ చైర్మన్ శ్రీనివాసులు ప్రధాన అర్చకులు భాస్కర్ శివమ్,స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు అభిషేకం చేయించారు ఈ సందర్భంగా ఆయన ఆలయ అభివృధి గురించి గ్రామస్తులతో చెర్చించారు.

## మానవత్వం చాటుకున్న యస్ సి -యస్ టి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు



**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్** బైరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని ఛీలంపల్లి గ్రామానికి చెందిన వెంకటప్ప దళితు డు అకాల మరణం చెందడంతో ఆయ న కుటుంబం తీవ్ర విషాదంలో మునిగి పోయింది. కుటుంబం ఆర్థిక ఇబ్బందు ల్లో ఉన్నట్టు గ్రహించిన బైరెడ్డిపల్లి మం డలంలో ఉన్న ఎస్సీఎస్టీ వికలాంగుల పేద కళాకారుల సంఘం సభ్యులు ముందుకు వచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. అంత్యక్రియల నిమిత్తం సంఘం తరఫున రూ.5,000 నగదు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యు లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బి.ఓ. సుబ్ర హ్మణ్యం, బాబు నారాయణప్ప చలపతి తో పాటు ఎస్సీఎస్టీ వికలాంగుల కళాకారుల సంఘం సభ్యులు, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో అతి కష్టాల్లో ఉన్న పేదలను గుర్తించి, ఇలాంటి దుర్ఘటనల సమయంలో తమవంతు సహాయం అందించడం ద్వారా మానవతా విలువలను నిలబెట్టడానికి సంఘం కృషి చేస్తోందన్నారు. సంక్షోభ సమయంలో కుటుంబానికి చేయూతనందించిన సంఘం సేవలను గ్రామస్తులు అభినందించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని పలువురు కొనియాడారు.

## చేడిమాల శివాలయంలో ఘనంగా పూజలు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్** మండల పరిధిలోని చేడిమాల గ్రామంలోని నాగలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ కామాక్షిదేవి సమేత నాగలింగేశ్వరస్వామికి కళ్యాణోత్సవం నిర్వహించారు. కళ్యాణోత్సవంలో చుట్టు పక్క గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాజనేని రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ అధినేత శ్రీనివాసులునాయుడు-శిరీష దంపతులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిచ్చయ్యనాయుడు దంపతులు చేతుల మీదుగా కామాక్షిదేవి సమేత నాగలింగేశ్వరుని వివాహ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఆలయం ప్రాంగణం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు (సత్యహరిశ్చంద్ర నాటకం ఇతర కళా ప్రదర్శనలు) అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలను రాజనేని రామయ్యనాయుడు, వెంకటేశ్వర్లునాయుడు, చంద్రయ్య నాయుడు తదితరులు పర్యవేక్షించారు.

## సీనియర్ క్రికెట్ టోర్నీ విజేత హిల్ వారియర్స్



**చిల్లకూరు, మేజర్ న్యూస్** మండల పరిధిలోని ఏరూరులో నిర్వహించిన సీనియర్ క్రికెట్ టోర్నీ విజేతగా హిల్ వారియ ర్స్ జట్టు నిలిచింది. మొదట బ్యాటింగ్ ఎంచుకున్న హిల్ వారియర్స్ జట్టు నిర్ణీత 4 ఓవ ర్లలో 38 పరుగులు చేసింది. 38 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన గ్రావెల్ వారియర్స్ జట్టు 4 ఓవర్లో 28 పరుగులు చేసి ఆలౌట్ అయింది. విజేతగా నిలిచిన హిల్ వారియర్స్ జట్టుకు చింతవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ సుబ్రహ్మణ్యం కప్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరు జట్ల సభ్యులు పోరాట స్ఫూర్తితో ఆడారని అభినందించారు.

# తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి సేవలో పెద్దిరెడ్డి

### - మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు




**యర్రావారి పాలెం, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా, యర్రావారి పాలెం మండలం తలకోనలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామిని మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దర్శించుకున్నారు. ఆయన వెంట చంద్రగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగ నాయకులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ సిద్దేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఆలయం వద్ద ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. ఆలయంలో దర్శనం చేసుకున్న మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం ఆలయం వద్ద పార్టీ నేతలు ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి భాకరాపేట, యర్రావారి పాలెం మండలాల్లో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సామకోటి సహదేవ రెడ్డి, జెడ్పీటీసీ కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ రెడ్డెమ్మ చెంగల్ రెడ్డి, మండల కన్వీనర్ నాగార్జున రెడ్డి, మాజీ ఎంపీపీ రేవతి రెడ్డెప్ప రెడ్డి, నెరబైలు సర్పంచ్ లు దేవేంద్ర, రమేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బాబీ, వైఎస్సార్సీపీ నాయకులు బాలాజీ నాయుడు, హరినాథ రెడ్డి, సాకిరి భోపాల్, విజయ్, దేవప్రసాద్, గురుశంకర్, సాధిక్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కుప్పం పబ్లిక్ స్కూల్ 23వ వార్షికోత్సవం

### - కుప్పం జూనియర్ కాలేజ్ 18వ వార్షికోత్సవ వేడుక





**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని బీసీఎన్ విద్యాసంస్థలు, కుప్పం పబ్లిక్ స్కూల్ మరియు కుప్పం జూనియర్ కాలేజ్ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ లాంటి సినిమాలలో నటించిన వెండితెర బాల నటుడు భీమల రేవంత్ పవన్ సాయి సుభాష్ అలియాస్ (బుల్లి రాజు) విచ్చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బి.సి నాగరాజు, కుప్పం పబ్లిక్ స్కూల్ మరియు కుప్పం జూనియర్ కాలేజ్ చైర్పర్సన్ ఎన్ శాంతా, బి సి ఎన్ గ్రూప్ వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజు, సెక్రటరీ సాగర్ రాజు తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల దేశభక్తి ఆటలు - పాటలు, నృత్యాలు ఆహుతులను అలరించాయి. అనంతరం కుప్పం పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు దమయంతి, ఉప ప్రధానోపాధ్యాయురాలు ప్రియ, కుప్పం జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సుప్రియ, ఉపాధ్యాయులు, పిల్లలకు శుభాకాంక్షలు వారి తల్లిదండ్రులకు ధన్యవాదములు తెలియజేశారు.

## నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

### - జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్‌లో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి



**తిరుపతి రెవిన్యూ, మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిరాష్ట్ర రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,పెద్దిరెడ్డి వెంకట్ మిథున్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంనందు బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి మహోత్సవం ఘనంగా జరుపుకోవడంజరిగినది. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వము గిరిజనులకు విద్య ఆరోగ్య సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలోఅమలు పరచాలని మరియు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి గిరిజనులకు అవకాశంఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ బంజారాల అభివృద్ధి కొరకు తెలియజేసిన సూచనలను తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాణావత్ మునీంద్ర నాయక్,జిల్లా కార్యదర్శి శ్రీ రాములు నాయక్, సర్పంచి దేవమ్మ, మాజీ ఎంపీటీసీ రాజు నాయక్,సర్పంచి శ్రీనివాసులు నాయక్,అధ్యక్షులు దాబా శీను నాయక్, రాజు నాయక్, రెడ్డప్ప నాయక్, వాసు నాయక్, దాబా సీనా నాయక్,తిప్ప నాయక్,శంకర్ నాయక్ యూత్ అధ్యక్షుడు మనోజ్ కు మార్ నాయక్, పవన్ కుమార్ నాయక్, తులసి నాయక్, జయరాం నాయక్శివ శంకర్ నాయక్, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణలతో హోరెత్తిన శైవ ఆలయాలు

### భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు




**చిట్టమూరు మేజర్ న్యూస్**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శైవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.శివనామ స్మరణలతో మార్మోగాయి.ఆయా ఆలయాలను విద్యుత్ దీపాలంకరణలు,ప్రత్యేక పుష్పాలంకరణలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు.మండలంలో మల్లాంలోని కామాక్షి సమేత మార్కండేయ స్వామి, యాకశిరి తిప్పపై కొలువైన గౌరీ సమేత భూపతేశ్వర స్వామి,యాకశిరి పాటమిట్టలోని కామాక్షి సమేత నగరీశ్వర స్వామి,యల్లశిరి, గుణపాడు, చిట్టమూరు, పెళ్లకూరు తదితర శివాల యాలకు భక్తులు పోటెత్తారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆయా ఆలయ కమిటీ నిర్వాహ కులు భక్తులకు వసతులు ఏర్పాటు చేసి,తీర్థ ప్రసాదాలు పెట్టారు. సాంస్కృతిక,అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు.ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కాణిపాకం ఆన్లైన్ సేవలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలి

### ఆలయ ఈవో పెంచల కిషోర్, ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ వి.సురేంద్ర బాబు



**ఐరాల, (మేజర్ న్యూస్),** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి దేవస్థానంలో భక్తులు సౌకర్యార్థం ప్రతిరోజు నిర్వహించే స్వామి వారి దర్శనం, సేవలు, ప్రసాధములు ,వసతి గదులు తదితర సేవలు,వసతులు భక్తులకు సందుబాటులో ఉన్నాయని, ఈఅవకాశాన్ని పలువురుభక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఈవో పెంచల కిషోర్,ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ వి.సురేంద్ర బాబులు పేర్కొన్నారు. పలువురు భక్తులు https://www.srikakulam adevarthanam.org, https://www. aptem pules.org అధికారిక వెబ్ సైట్ ను భక్తులు సందర్శించాలని వారు కోరారు. అదేవిధంగా ఆన్లైన్ అండ్ వాట్సాప్ నెంబరు: 95523 00009 ద్వారా దర్శనం టికెట్లు ,ఆర్జిత సేవలు, ప్రసాదములు, వసతి బుకింగ్ చేసుకొనే వెసులుబాటు భక్తులకు కల్పించామని అన్నారు. కావున ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్న భక్తులకు ఈసదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ ,ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ వి. సురేంద్ర బాబులు విజ్ఞప్తి చేశారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** నేడు తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే దయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఫిబ్రవరి 16 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు దయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

## తిరుమలలో క్షేత్రపాలకుడికి వేడుకగా అభిషేకం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని గోగర్భం సమీపంలో గల రుద్రుని రూపమైన క్షేత్రపాలకుడికి ఆదివారం వేడుకగా అభిషేకం జరిగింది. తిరుమల క్షేత్రానికి పాలకునిగా ఉన్న రుద్రునికి మహాశివరాత్రి సందర్భంగా ప్రతి ఏటా అభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయం నుండి ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు క్షేత్రపాలక శిల వద్దకు చేరుకున్నారు. పాలు, పెరుగు, చందనం, పన్నీరు, కొబ్బరినీళ్లు తదితర ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ఆ తర్వాత నైవేద్యం సమర్పించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# అగస్త్యేశ్వర స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

**పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ ధర్మకర్త**

**అగస్త్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే నాని నియోజకవర్గంలోని పలు శివాలయాలను సందర్శించి పట్టువస్త్రాలను సమర్పించారు. అందులో భాగంగా తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడ సమీపులోని స్వందముఖి నది తీరాన వెలసిన అగస్త్యేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శివరాత్రి సందర్భంగా ఆదివారం సాయంత్రం తొండవాడ సమీపంలోని అగస్త్యేశ్వర స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ వద్దకు ఎమ్మెల్యే రాగానే ఆలయ ధర్మకర్త, స్థానిక కూటమి నాయకులు అధికారులు ఘన స్వాగతం పలికారు. పూర్ణ కుంభంతో, వేదమంత్రాలతో ఎమ్మెల్యే నానికి స్వాగతం పలికారు. స్థానిక కూటమి నాయకులతో కలిసి శాసనసభ్యులు నాని అగస్త్యేశ్వర స్వామికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అంతం రుద్రపాదాల ముక్కోటి మండపాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. వేదపండితులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయధర్మకర్త ఎమ్మెల్యే నానికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.





# అంతర్ జిల్లా సబ్‌జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో చిత్తూరు జిల్లా బాలికలు విజయకేతనం

**కుప్పం, మేజర్‌న్యూస్:** అంతర్ జిల్లా సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో చిత్తూరు జిల్లా బాలికలు విజయకేతనం సాధించారని చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ మహేష్ పేర్కొన్నారు. సత్తెనపల్లి మండలం గుడిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల సబ్ జూనియర్ షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు హోరహోరిగా జరిగాయి. చిత్తూరు జిల్లా బాలికలు అత్య అద్భుత క్రీడా నైపుణ్యం ప్రదర్శించి ఫైనల్లో అనంతపురం జిల్లా బాలికల పై విజయం సాధించారు. మూడవ స్థానంలో నెల్లూరు జిల్లా, నాల్గవ స్థానంలో ప్రకాశం జిల్లా నిలిచింది. చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ మహేష్ , ప్రెసిడెంట్ పవన్ కళ్యాణ్, సెక్రటరీ వేణుగోపాల్ క్రీడాకారులను, కోచ్, మేనేజర్స్ వేణు, సిద్దప్ప, స్వాతి, టి.లీబాలను అభినందనలు తెలియజేసారు.



# ఐ లవ్ శ్రీకాళహస్తి సెల్ఫీ పాయింట్ ప్రారంభం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంనకు విచ్చేసే భక్తులకు, ప్రజలకు, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం దర్శనార్థం వచ్చే వేలాది భక్తులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించే ఉద్దేశంతో ఐ లవ్ శ్రీకాళహస్తి అనే ప్రత్యేక సెల్ఫీ పాయింట్‌ను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఏర్పాటు చేశారు. గతంలో రెండు బ్రిడ్జీలు కలిసే ప్రాంతంలో చెత్తా చెదారాలతో అద్వానంగా ఉన్న స్థలాన్ని పూర్తిగా మార్పు చేసి, విద్యుత్ అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు. పచ్చని గడ్డితో పార్క్‌లా అభివృద్ధి చేసి ఆకర్షణీయంగా మలిచారు. ఈ సెల్ఫీ పాయింట్‌ను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆయన సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఐ లవ్ శ్రీకాళహస్తి బోర్డు వద్ద వారు స్వయంగా సెల్ఫీ తీసుకుని సందేశం ఇచ్చారు. ఇప్పటి నుంచి శ్రీకాళహస్తి దర్శనానికి వచ్చే భక్తులు, పట్టణ ప్రజలు ఈ ప్రాంతంలో సెల్ఫీలు తీసుకుంటూ ఆనందించేందుకు అనువుగా మారింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి పురస్కరించుకొని భద్రతా ఏర్పాట్లును పరిశీలించిన జిల్లా ఎస్పీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తి దేవాలయం సహా తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని శివాలయాలలో భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకొని పటిష్టమైన భద్రతా, ట్రాఫిక్ సౌకర్యాల ఏర్పాట్లను జిల్లా పోలీస్ శాఖ సమగ్రంగా అమలు చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ వ్యవస్థ, అత్యవసర సేవల సిద్ధత తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. తిరుపతి కపిల తీర్థంలో టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీకృష్ణతో కలిసి సమీక్షించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులదర్శనాల విషయంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహణ జరుగుతోంది.



**క్యూలైన్లు క్రమబద్ధంగా...** మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం జరిగింది. ఎటువంటి తొక్కిసలాట లేదా గందరగోళ పరిస్థితులు లేకుండా దర్శనాలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోంది. భద్రతా పరంగా ముఖ్య చర్యలు ప్రధాన ఆలయాలు, ఉప ఆలయాలు, జలపాతాల ప్రాంతాలలో అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాటు. సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా అనునిత్యం పర్యవేక్షణ. రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక ట్రాఫిక్ డైవర్షన్లు అమలు. ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది విస్తృత మోహరింపు. అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు క్యూ ఆర్‌టి బృందాలు సిద్ధంగా ఉంచడం జరిగింది. ఫైర్ సిబ్బంది, 112 అంబులెన్స్ మరియు వైద్య బృందాలు అప్రమత్తంగా ఉండడం. బాంబ్ డిస్పోజల్ డాగ్ స్క్వాడ్ బృందాల ద్వారా విస్తృత తనిఖీలు. అనుమానాస్పద వ్యక్తులు/వస్తువులపై ప్రత్యేక నిఘా. లాస్ట్ ఫౌండ్ హెల్ప్ డెస్క్‌ల ఏర్పాటు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా నిరంతర మార్గదర్శకాలు. ప్రత్యేకంగా కపిలతీర్థం, గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయం తదితర ప్రదేశాలలో అధిక రద్దీ ఉండే అవకాశం ఉన్నందున అక్కడ అదనపు బలగాలను మోహరించి ప్రత్యేక భద్రతా చర్యలు అమలు చేస్తున్నారు. ఎస్పీ మాట్లాడుతూ భక్తులు పోలీస్‌శాఖకు సహకరించి ట్రాఫిక్ భద్రతా నియమాలను పాటిస్తూ శాంతియుతంగా మహాశివరాత్రి వేడుకలను నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.





# గ్రామాల్లో భక్తులతో కిటకిటలాడుతున్న శివాలయాలు

**గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం దొరవారిసత్రం మండలంలోని దిగువ



మేలుపాక, కల్లూరు కండ్రిగ గ్రామాల్లో ఉన్న శివాలయాలను గ్రామంలోని ప్రజలు, చుట్టుపక్కల ఉన్న భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శివలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిగువ మేలుపాక గ్రామంలో గత 15 సంవత్సరాల నుండి స్వయంభు వెలసిన శివలింగానికి గ్రామస్తుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం గ్రామానికి చెందిన చేవూరు ఆరోగ్య స్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆలయ నిర్వహకులు దువ్వూరు మోహన్ రెడ్డి కుమారుడు దువ్వూరు సతీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవూరు వెంకటస్వామి మరియు గ్రామస్తులు ఉన్నారు. కల్లూరు కండ్రిగ గ్రామంలో పురాతనంగా 1943 సంవత్సరం నుండి అరణ్యంలో వెలసి ఉన్న శివలింగానికి మాజీ ఎంపీపీ పిల్లి చంగయ్య ఆధ్వర్యంలో గత పది సంవత్సరముల నుండి శివలింగా నికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు శివరాత్రి సందర్భంగా శివలింగాన్ని దర్శించుకునేందుకు చుట్టు పక్కల నుండి భక్తులు విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పూజారి ఏకాంబరం రమణయ్య, ఏకాంబరం సుబ్రహ్మణ్యం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సర్పంచ్ ఐ పురుషోత్తం, మాజీ సర్పంచ్ ఇట్టగుంట రత్నయ్య, ఇట్టగుంట మల్లయ్య, కాకావాక రవి, గ్రామస్తులు ఉన్నారు.



# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**ముఖ్య అతిధులుగా పాల్గొన్న కామిరెడ్డి**

**భక్తులతో కిక్కిరిసిన ఆలయం**

**భక్తులను ఆకట్టుకున్న పండరి భజనలు**

**చింతపూడిలో అన్నదానం వితరణ సాగి జితేంద్ర**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చింతూపూడి గ్రామం ఆదివారం అయలఅధ్యక్షులు నిమ్మల మునిరత్నం ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా చింతపూడి గ్రామం నందు శ్రీ భవాని సమేత భవలింగేశ్వ స్వామి ఆలయం నందు మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారికీ ప్రత్యేకమైన అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవాయిద్యాలతో దూపదీప నైవేద్యాలు సమర్పించి హోమం కార్యక్రమాలు జరిపించారు. చింతపూడి గ్రామానికి చెందిన ఆలయ కార్యానిహక కార్యదర్శి సాగి జితేంద్ర నాయుడు వారి కుటుంబసభ్యులు భక్తులకు అన్నదానం వితరణ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన పండరి భజనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్ర మంలో ఆలయ ధర్మ కర్త మండలి టిజెస్ మణి నాయుడు, మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, అట్ల గోపాల్, అట్ల దశయ్య పాల్గొన్నారు.



# తాకట్టు.. మార్వాడీల కనికట్టు!

(మొదటిపేజీ తరువాయి)

**అధిక వడ్డీ వసూలు బాగోతం...** మార్వాడీల కుదవ వ్యాపారం వడ్డీ నిబంధనల విషయానికొస్తే, ప్రజల వద్ద ఉన్న బంగారు నగలు వెండి వస్తువులు తనకాపెట్టుకొని పరిమిత సంఖ్యలో వడ్డీ వసూల్ చేయాలి. కానీ రేణిగుంట మండల పట్టణపరిధిలో మార్వాడి ప్రవన్ బ్రోకర్లు అధిక వడ్డీలకు వసూలు చేస్తూ పేదప్రజలను, జలగల్లా పీడించుకుంటూ అధిక వడ్డీతో అమాయకులను అందని కాడికి దండుకుంటూ దోచేసుకుంటున్నారు. సాధారణంగా ఏదైనా వ్యాపారం చేయాలంటే అందుకు సంబంధించి సంబంధిత అధికారులు వద్ద లైసెన్స్ అనుమతి పత్రాలు పొందాలి. అనుమతి పత్రాలు పొందిన పిమ్మట కుదవ దుకాణంలో బహిరంగ పొందుపరచాలి. కానీ ఇక్కడ మాత్రం అవేమీ పొందుపరచకుండా చట్టబద్ధమైన లైసెన్సు లేకుండా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్త అడ్డగోలు వ్యాపారం సాగిస్తూ అటు ప్రభుత్వ ఖజానాకు, గండి కొడుతూ ఇటు పేద ప్రజల దగ్గర ముక్కు పిండి వసూలు చేస్తున్నారు.

**పట్టణంలోని పలువురు బాధితులు...** పట్టణంలోని ప్రధాన ప్రాంతం అయినటువంటి బుగ్గవీధిలో బతుకుతెరువు కోసం ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన నిరుపేదలు, రోజువారి కూలీలు స్థానికంగా నివాసం ఉంటున్నారు. వీరికి స్థానికంగా బ్యాంకుఖాతాలు సరైనటువంటి గుర్తింపు పత్రాలు లేకపోవడంతో వీరికి ఇలాంటి మార్వాడి పవన్ బ్రోకర్ దుకాణాలే దిక్కు అవుతున్నాయి. ఇలాంటివారిని ఆసరాగా చేసుకుని వారి వద్ద ఉన్నకొద్దో గొప్ప విలువైన వస్తువులు తనకా పెట్టుకుని రోజువారి కూలీలను అధిక వడ్డీ వసూలు చేస్తూ నిట్టనిలువునా నిలువునా దోచుకుంటున్నారు. స్థానిక బుగ్గ వీధిలో ఉన్న ఓ మార్వాడి వడ్డీ వ్యాపారీ వేధింపులు భరించలేక పలువురు బాధితులు మానసికంగ కుంగిపోతున్నామంటూ వారి సన్నిహితులతో గోడు వెళ్లబోసుకున్నారు.

**నిబంధనలు విరుద్ధంగా...** మార్వాడీల కుదవ వ్యాపారంల విధానంకోసం ప్రభుత్వం లైసెన్సింగ్, వడ్డీరేట్ల నియంత్రణ కోసం చట్టాలు పలు తెచ్చినా, సంబంధిత అధికారుల నిఘా లోపంతో ఈ కుదవవ్యాపారుల దందా కొనసాగుతున్నాయని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. మార్వాడిలా అక్రమ వడ్డీ విధానం కుదవసమయంలో రసీదుపై రాసేది ఒక రేటు వడ్డీ, వసూలు చేసేది మరొక రేటు వడ్డీ. అంతే కాకుండా ప్రభుత్వం నిబంధన ప్రకారం వసూలు చేస్తున్నట్టు వినియోగదారుడికి ఇచ్చే రసీదులో బహిరంగంగానే "ప్రతి నెల మూడు నెలల వడ్డీ కట్టవలెను లేదంటే చక్ర వడ్డీవసూలు చేయబడునుఅంటూ ప్రభుత్వ రాజ్యముద్రలా ముద్రిస్తూ అక్రమ వసూలు పాల్పడుతున్నారు.

**మార్వాడీల కుదవ వ్యాపారం నిబంధనలు...** ప్రభుత్వం నిర్దేశించిన దానికంటే అధిక వడ్డీలు వసూలు చేయకూడదు. ఖాళీచెక్కులు, పట్టాదార్ పాస్‌బుక్‌లు, ఇళ్లు, వాహనాలు, వంటివి కూడా చేయడం చట్టవిరుద్ధం. కానీ వీరి ఇష్టానుసారంగా కుదువ పెట్టుకుంటు ప్రజలు పీడిచ్చి పీల్చుకు తింటున్నారు. వాస్తవంగా కుదవ వ్యాపారం నడిపే విధానం ప్రభుత్వం నుండి ప్రభుత్వ నిబంధన ప్రకారం లైసెన్స్ తీసుకోవడం, స్థానిక పోలీస్ స్టేషన్లో అనుమతి వంటివి తీసుకోవాలి అన్న నిబంధన ఉంది. కానీ పట్టణంలోని మరియు నిరుపేదలు నివాసం అంటే ప్రాంతాలలో కొందరైతే ఎటువంటి లైసెన్స్ లేకుండా అడ్డగులు వ్యాపారం సాగిస్తున్నారు.

**అధికారులు తనిఖీలు చేపడితేనే...** ప్రభుత్వం అక్రమ, మరియు అధిక వడ్డీ వ్యాపారాలను అణచివేసేందుకు ఎన్నో చర్యలు చేపట్టినప్పటికీ ఈ ప్రాంతంలో ఈ చర్యలు అన్నవి ఎక్కడ కూడా కనిపించడం లేదు. ముఖ్యంగా రేణిగుంట పట్టణ పరిశర ప్రాంతంలో అటు అధికారులు వీటి పోలీసులు తనిఖీలు అయితే పూర్తిగా సన్నగిల్లుతున్నాయిన్న ఆరోపణ వినిపిస్తున్నాయి. వీటితో పాటు లైసెన్స్ మంజూరు చేసే సంబంధిత అధికారులు సాధారణ తనిఖీలు వంటివి ఏమి చేయకుండా తమ ఇళ్లకు కార్యాలయాలకు రాకుండా వడ్డీ వ్యాపారులు ప్రతి నెల మామూళ్లు సమర్పించుకుంటున్నారన్న ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి.

**చైన్ స్నాచింగ్‌లు దొంగబంగారాలకు నిలయం**

ఆధ్యాత్మిక కేంద్రమైనటువంటి తిరుమల తిరుపతి దేవస్థానంకు వచ్చే భక్తులు తిరుపతిలో ఏ స్థాయిలో భక్తులు విచ్చేస్తుంటారో అదే స్థాయిలో రేణిగుంటలో కూడా భక్తులు విచ్చేస్తుంటారు. ఇలాంటి అమాయక భక్తులు సంచరిస్తున్న ప్రాంతంలు మరియు చుట్టుపక్క పరిసర ప్రాంతాల వ్యాప్తంగా రోజు రోజుకు దొంగతనాలు ఎక్కువవుతున్నాయి. వాటిల్లో అత్యధికంగా చైన్ స్నాచింగ్‌లు, ఇళ్లలో చోరీ చేసి బంగారం దోచుకెళ్లడం లాంటి సంఘటనలే ఉంటున్నాయి. అదేవిధంగా చైన్ స్నాచింగ్‌లు, చోరీకి కాబడిన ఇళ్లల్లో జరుగుతున్నటువంటి దొంగతనాల బంగారం విలువైన వస్తువులు ఎవరు కూడా బ్యాంకులో తనకా పెట్టుబలేని పరిస్థితి. అలాంటి వారికి ఇలాంటి పవన్ బ్రోకర్లు స్థావరాలే అడ్డ అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దొంగతనానికి పాల్పడుతున్న ఇలాంటి వారి దగ్గర నుంచి దగ్గర ఉన్న విలువైన వస్తువులను ఎటువంటి గుర్తింపు పత్రాలు వంటివి లేకుండా తక్కువ ధరలకు తీసుకుంటూ వారితో సంబంధాలున్న వ్యాపారులకు అమ్మేస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. కొందరైతే ఇది కొత్తేముంది నిరంతర సాగే ప్రక్రియే కదా అనే రీతిలో ఈ దొంగ బంగారం కొనుగోలు, అమ్మకాలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చోరీకి కాబడిన విలువైన వస్తువులు అయితే ఆయా దొంగతనాలకు సంబంధించి దొంగలను పట్టుకున్నా వారి నుంచి పూర్తి స్థాయిలో దోచుకున్న బంగారాన్ని రికవరీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. వీటన్నింటికీ కారణం దొంగలు కొట్టేసిన బంగారాన్ని వ్యాపారులు కొనుగోలు చేయడమేనన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అక్రమ వ్యాపార విధానం...** వారానికి ఒకరేటు వడ్డీ విధానం, పది రోజులకు ఒకరేటి విధానం వడ్డీ, నెలరోజులు పైపడితే మరో విధానం వడ్డీతో వ్యాపారం సాగిస్తూ ఈ విధానంలో కూడా అన్నీ ఆఫ్ లైన్ విధానం ద్వారా ఇచ్చి పుచ్చుకుంటారు. దేశమంతటా డిజిటల్ విజన్ తో ముందుకు పోతుంటే వీరు అక్రమ వ్యాపారంలో ఎక్కడ కూడా ఆన్లైన్ డిజిటల్ విధానం అనేది ఎక్కడ కూడా కనపడదు. ముఖ్యంగా వస్తువులు తాకట్టు పెట్టుకున్న నేపథ్యంలో కష్టమర్లకు వీరు నగదు చేతికిందే విధానం ద్వారా అందిస్తూ వస్తువు తిరిగి పొందే సమయంలో కేవలం నగదే ఇవ్వాలనే నిబంధన పెట్టి ఎవరికీ ఆధారాలు లేకుండా చూసుకుంటా ప్రభుత్వాని ఖజానాకి భారీగా గండి కొడుతున్నారు. ఏదేమైనప్పటికీ ఈ మార్వాడిలా (పవన్ బ్రోకర్) అక్రమ వడ్డీ విధానాలకు స్వస్తి పలికే విధంగా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరుకుంటున్న ప్రజలు. పలువురు బాధితుల పూర్తి వివరాలతో మరో కథనంతో మీ ముందుకు.

## చంద్రగిరి నియోజక వర్గ వ్యాప్తంగా 20 శివాలయాలకు చెవిరెడ్డి సారె

**కల్యాణవెంకన్న ఆలయం నుంచి సారె తెచ్చిన మోహిత్‌రెడ్డి**

**ఉదయం 5 నుంచి రాత్రి 7 గంటల వరకు ఆలయాల దర్శనం**

**గ్రామాల్లో సాదర స్వాగతం పలికిన గ్రామ పెద్దలు**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చంద్రగిరి నియోజక వర్గ వ్యాప్తంగా 20 శైవాలయాలకు తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు సారె సమర్పించారు. ప్రతి ఏటా తుమ్మలగుంట కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి మహా శివరాత్రి రోజున ప్రముఖ శైవాలయాలకు పట్టువస్త్రాలు (సారె)ను సమర్పించడం ఆనవాయితీ. ఈ మేరకు ఆదివారం ఉదయం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు అన్ని శైవాలయాలను దర్శించి సారె సమర్పణ చేశారు. తలకోన శ్రీ సిద్ధేశ్వర స్వామిని దర్శించిన తరువాత చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు సారె సమర్పణ మొదలు పెట్టారు. ముందుగా చంద్రగిరి మండలం పరిధిలోని నారావారిపల్లి వద్దనున్న శ్రీ శేషాచల లింగేశ్వర స్వామి ఆలయం, ఆ తరువాత పుట్టాలమ్మ ఆలయం, శ్రీ నాగాలమ్మ ఆలయం, మల్లికార్జునస్వామి ఆలయం, అగస్త్యేశ్వరస్వామి ఆలయంకు పట్టు వస్త్రాలు అందజేసి దర్శనం చేసుకున్నారు. అలాగే తిరుపతి రూరల్ మండలంలోని పైడిపల్లి కాశీ విశ్వేశ్వర ఆలయం, సి.గొలపల్లి వద్దనున్న నీలకంఠేశ్వరఆలయం, చిగురువాడ స్వర్ణముఖేశ్వర ఆలయం, దుర్గసముద్రం వల్మీకేశ్వర ఆలయం, అడపారెడ్డిపల్లి అవిలాల, సాయినగర్ మంగళం గ్రామాల్లోని ప్రముఖ శివాలయాలను సందర్శించి సారె అందించారు. అదేవిధంగా యోగిమల్లవరం వద్దనున్న ప్రాచీన శివాలయం పరాశరేశ్వరస్వామి ఆలయంకు పట్టువస్త్రాలు సమర్పించి స్వామి దర్శనం చేసుకున్నారు. అలాగే రామచంద్రాపురం మండలంలోని రేకలచేను, బొప్పరాజుపల్లి, రాయలచెరువు, గంగిరెడ్డిపల్లి ప్రాంతాల్లోని చారిత్రక శివాలయాలను సందర్శించి సారెను అందజేశారు.

**ఆలయాల వద్ద సాదర స్వాగతం...** శివాలయాలకు సారెను తెచ్చిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆయా గ్రామాల్లోని పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు ఆయన వెంట రాగా అందరికీ దర్శన ఏర్పాట్లు చేయించారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో పాటు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి కూడా ఆలయాల సందర్శనకు రావడంతో వారిద్దరినీ ప్రత్యేకంగా ప్రతి చోట వేద పండితులు ఆశీర్వదించారు.

**14 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఆచారం...** తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి శైవాలయాలకు సారెను అందజేసే బృహత్తర కార్యక్రమం చెవిరెడ్డి చేతులు మీదుగా 14ఏళ్ల క్రితం ప్రారంభమైనప్పటికీ నిరాటంకంగా కొనసాగుతోంది. రాజకీయాలు, అధికారంతో సంబంధం లేకుండా దైవ కార్యక్రమాలను పల్లెల్లో విజయవంతంగా కొనసాగిస్తున్న చెవిరెడ్డి కుటుంబీకులకు ఆయా గ్రామాల్లోని ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. ప్రాచీన ఆలయాలకు సారెను సమర్పించడం ఇప్పటి వరకు అందరికీ తెలిసిన విషయం. గ్రామాల్లోని ప్రసిద్ధి చెందిన చిన్న పాటి ఆలయాలకు సైతం సారెను అందజేయడంపట్ల భక్తుల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.







## తలకోన ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి దంపతులు

**యర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి ఉత్సవాలలో చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దంపతులకు ఈవో రవీంద్రరాజు, ఆలయ అర్చకులు, అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సాంప్రదాయ బద్ధకంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి, అభిషేకం, పూజలో పాల్గొన్నారు. అలాగే బాలాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది మహాశివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను సూచించారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించి అధికారులకు, కాంట్రాక్టర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఆలయ మర్యాదలతో సత్కరించి, తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## పట్టు వస్త్రాలు సమర్పించిన చంద్రశేఖర్ రెడ్డి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలంలోని అనుపల్లి పంచాయితీలో గల రేఖలచేను గ్రామ సమీపంలో గల జన్నస్థల శివాలయమునకు ప్రతి ఏటా పట్టు వస్త్రాలు సమర్పణ చేయడం ఆనవాయితీ ఆలయ కార్య నిర్వహకులు శివాలయం వద్ద పూర్ణకుంభం స్వాగతం పలికారు. మేళ తాళా లు మంగళ వాయిద్యాలు నడుమ ఘన స్వాగతం పలికి వేదపండితుల ద్వారా ఆశీర్వచ నాలు అందజేశారు ఈ కార్యక్రమంలో పంచాయితీ నాయకులు కానాల శంకర్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, మార్కొండ రెడ్డి, చంద్రారెడ్డి, భాస్కర్ రెడ్డి, యూత్ లీడర్ బాబు రెడ్డి,భాస్కర్ యాదవ్, అనుపల్లి పంచాయతీ సర్పంచ్ గోవర్ధన యాదవ్, పురుషోత్తం రెడ్డి, హరిబాబు రెడ్డి, భూపతిరెడ్డి, ఇరగం రెడ్డి పాల్గొన్నారు.



## బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతగా మురళి జట్టు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** స్విమ్స్ యూనిఫెస్ట్ లో భాగంగా స్విమ్స్ ఉద్యోగులకు, విద్యార్థులకు ఆదివారం క్రీడా పోటీలు నిర్వహించారు. షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో 45సంవత్సరాలు పైబడిన విభాగంలో ఎన్ఎస్ఆర్ మురళికృష్ణ, శ్రీనివాసులు జట్టు విన్నర్స్‌గా నిలిచారు. రన్నర్స్‌గా ఎస్ చంద్ర మోహన్, సురేష్‌కుమార్ రెడ్డిలు నిలిచారు. విజేత గా నిలచిన జట్టును పలువురు స్విమ్స్ అధికారులు, క్రీడాభిమానులు అభినందించారు.



## డా.తిప్పారెడ్డికి ఇండో-థాయ్ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు-2026

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని డా. అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూట్ చైర్మన్ డైరెక్టర్ డా.ఆర్.తిప్పారెడ్డి న్యాయవిద్యా రంగంలో విశిష్ట సేవలకు గాను ఇండో-థాయ్ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు-2026ను అందుకున్నారు.ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును గ్లోబల్ రీసెర్చ్ కాన్ఫరెన్స్ ఫోరం అంతర్జాతీయ అకాడమిక్ భాగస్వామ్య సంస్థలతో కలిసి ప్రదానంచేస్తోంది. విద్య, పరిశోధ న విద్యా నాయకత్వంలో విశేష సేవలు అందించిన ప్రతిభావంతులైన విద్యావేత్తలు విద్యా నాయకులను ఈ అవార్డు ద్వారా సత్కరిస్తున్నారు. ఈ అవార్డు కార్యక్రమం థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్ నగరంలో ఆదివారం, సోమవారం జరిగే అంతర్జాతీయ సదస్సు సందర్భంగా నిర్వహించబడుతోంది. ఈ సదస్సులో వివిధ దేశాల నుండి విద్యావేత్తలు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు పరిశ్రమ నిపుణులు పాల్గొంటున్నారు.



## జ్యోతిర్లింగేశ్వర స్వామి సేవలో 'సింగంశెట్టి' దంపతులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని వెధళ్లచెరువు గ్రామంలో ఉన్న జ్యోతిర్లింగేశ్వరస్వామి ఆలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగం శెట్టి సుబ్బరామయ్య, తాయారమ్మ దంపతులు మొదటి పూజా కార్యక్రమం నిర్వహించారు. జ్యోతిర్లింగేశ్వర ఆలయంలో తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకంతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చిన పూలతో పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింగంశెట్టి సుబ్బ రామయ్య దంపతులు మొదటిపూజలో పాల్గొని స్వామివారికి పూజ సామాగ్రిని సమర్పించడం తో పాటు నైవేద్య, అభిషేకపూజలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు దర్శనానికి అనుమ తించారు. ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని అన్నమాచార్య కీర్తనలను, సాంస్కృ తిక కార్యక్రమాలను ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగంశెట్టి సదాశివయ్య, మహేష్ బాబు, శరత్ కుమార్, నీరజ,గుండాల గోపీనాథ్ రెడ్డి, తొండమనాటి ముని సుబ్రహ్మణ్యం రెడ్డి గ్రామ పెద్దలు భక్తులు విశేషంగా పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో బ్రహ్మర్షి ఆశ్రమంలో శివరాత్రి ఉత్సవాలు

### గురుజి ఆశీర్వాదం అందుకున్న పలువురు రాజకీయ ప్రముఖులు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలంలోని సి,రామాపురం సమీపంలోని శ్రీ బ్రహ్మర్షి ఆశ్రమం గురువానంద గురూజీ ఆశ్రమంలో ఆదివారం మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మధ్యప్రదేశ్ మంత్రి విశ్వాస్ సారాగ్ మహారాష్ట్ర మంత్రి రాధాకృష్ణ పాటిల్ సూరత్ ,ఎంపీ ముఖేష్ దయాల్, తిరుపతి ఎంపీ మద్దెలచెరువు గురుమూర్తి, తిరుపతి బిజెపి పట్టణ అధ్యక్షులు నవీన్ కుమార్ రెడ్డి, లు గురూజీ ఆశీర్వాదాలు తీసుకున్నారు ఆలయ కార్య నిర్వాహకులు ఘనంగా పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వాహ కులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అవయవదానం అనేది గొప్ప మహత్కార్యం : ఎమ్మెల్యే

**పలమనేరు, మేజర్‌న్యూస్:** అవయవ దానం అనేది గొప్ప మహత్కర కార్యమని పలమనేర్ శాసనసభ్యుల అమరనాథ్ రెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛంద అవయవధానం ప్రోత్సహిద్దాం... ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ను నిర్మించుకుందాం అనే నినాదంతో ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జీవన్ దాన్ పోస్టర్లను పట్టణంలోని తన కార్యాలయంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ అవయవ దానం ఆవశ్యకతపై అందరికీ అవగా హన అవసరమన్నారు. గత ఏడాది డిసెంబర్ చివరి నాటికి జాతీయ స్థాయిలో 82 వేల మందికి పైగా అవయవ దానం కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారని, రాష్ట్రస్థాయిలో 4796 మంది అవయవ దానం కోసం వేచి ఉన్నారన్నారు. శరీరంలో ఏదైనా అవయవం పాడైపోయి మరణం సంభవించే ప్రమాదం ఉన్న వ్యక్తులకు అవయవ మార్పిడి ద్వారా అత్యాధునిక వైద్య విజ్ఞానం ప్రాణం పోస్తుందన్నారు. మన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ఎందరికో ప్రాణదానం చేయడం జరిగిందన్నారు. ఈ మహత్కార్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయితే ఎందరినో అకాల మరణం నుంచి రక్షించవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ అసోసియేషన్ సెంట్రల్ జాయింట్ సెక్రెటరీ జనార్దన్, కన్వీనర్ మనోహర్, కో కన్వీనర్ వాసుదేవన్, సభ్యులు చరణ్, హేమ గిరి, ఖైరునిస్సా, బిస్వాస్, కిషోర్ తదితరులున్నారు.



## శివాలయాల్లో సారె సమర్పించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం శివాలయాలకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి లు సరే సమర్పించారు. రామచంద్రపురం మండలంలోని రాయల చెరువు కట్ట సమీపంలోని భవాని జలకన్టేశ్వర స్వామికి అనుపల్లి పంచాయితీ రేకలచేను గ్రామ సమీపంలోని జన్నస్థల శివాలయంనకు బొప్పరాజు పల్లి గ్రామ సమీపంలోని బుగ్గ మల్లేశ్వరి స్వామి వారికి ఆలయాలకు వచ్చి పట్టు వస్త్రాలు అందించారు. ఆలయ నిర్వహకులు ఆయనకు మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ సాధారణ స్వాగతం పలికి వేద పండితుల ద్వారా ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏవి బ్రహ్మానందరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి నాయకులు ఓబుల్ రెడ్డి, సిద్దారెడ్డి, మురగయ్య, భాస్కర్ రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.



## వేడుకగా శివ పార్వతుల కళ్యాణం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ దాక్షాయిని శ్రీ పార్వతి సమేత సిద్దేశ్వర స్వామి దేవస్థానం ఆలయం నందు ఆదివారం మహా శివరాత్రి సందర్భంగా విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు,ఉదయం అమ్మవారికి స్వామివారికి ప్రత్యేక పూజ నిర్వహించి అభిషేకాలు చేసి, పలుకాల పూలతో అలంకరించి ధూప దీప నైవేద్యాలతో స్వామివారికి అమ్మవారికి పూజలు చేశారు అనంతరం హోమం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు, చివరిగా శివపార్వతులకు కళ్యాణం ఏర్పాటు చేసి కనుల పండుగగా వేద పండితుల మంత్రోచ్చారణతో మంగళ వాయిద్యాల నడుమ అతి వైభవంగా శివపార్వతుల కళ్యాణం మై మరిచిపోయే విధంగా నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవారి కళ్యాణ ఉత్సవాన్ని తిలకించారు అనంతరం గుడికి విచ్చేసిన భక్తులకు లడ్డు ప్రసాదాలు పసుపు కుంకుమ బొందారం గాజులు తదితర వస్తువులు అందజేశారు, వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు ఆలయ ధర్మకర్త గంగల పూడి గిరిధర్ రెడ్డి, ఆలయ ట్రెజరర్ గంగలపూడి పార్ధ సారధి రెడ్డి, ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు, చుట్టు పక్కల గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.





## పండుగ పూట పునబాకలో విషాదం

### బోటు షికారుకు వెళ్లి ఒకరు మృతి 8 మంది సురక్షితం

### మృతుడు శ్రీ కాళహస్తి వాసిగా గుర్తింపు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పండుగ పూట పునబాక గ్రామం నందు విషాదకరమైన దారుణం చోటుచేసుకుంది. శ్రీకాళహస్తి పట్టణంలోని కైలాసగిరి కాలనీకి చెందిన సింగపాటి శశిధర్ (19) చెన్నైలోని వెల్టెక్ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. మహాశివరాత్రికి కళాశాల సిబ్బంది సెలవు ఇవ్వడంతో శ్రీకాళహస్తి స్వగ్రామానికి విచ్చేసాడు. పునబాక గ్రామంలో తన స్నేహితులు ఉండడంతో ఆదివారం గ్రామానికి చేరుకొని తన స్నేహితులతో ఆలా సరదాగా గడుపు దామానికి చెరువు దగ్గరికి వెళ్లారు. మొత్తం 9 మంది చెరువు దగ్గర ఉన్న బోటులో షికారు చేశారు. అధిక బరువు వల్ల బోటు మునిగి పోవడంతో తొమ్మిది మంది చెరువులో చిక్కుకున్నారు. కాని శశిధర్ మాత్రం నీటిలోనే మునిగి మృత్యువాత పడ్డాడు. స్థానికుల సహాయంతో 8 మందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని కళ్ల ముందు తిరుగుతున్న తమ కుమారుడు శవమై కనపడడంతో తల్లితండ్రులు గుండె లు బాదుకుని బోరున విలపించారు. తల్లి తండ్రుల సమాచారం మేరకు పోలీసులు ఈ ఘటనపై ఎలాంటి కేసు నమోదు చేయ లేదు.





## నేడు జిల్లా ఎస్పి కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ రద్దు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, భద్రతా బందోబస్తు పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది నిమగ్నమై ఉన్న నేపథ్యంలో, నేడు ఎస్పీ కార్యాలయంలో నిర్వహించే పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఉన్నచో ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్‌ను ప్రత్యక్షంగా సంప్రదించి ఫిర్యాదు నమోదు చేయవచ్చని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, ప్రజలు ఈ విషయాన్ని గమనించి పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు.

## 17 నుంచి ఓపన్ వర్సిటీ డిగ్రీ పరీక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అంబేడ్కర్ ఓపన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ చేస్తున్న విద్యార్థులకు ఈనెల 17వ తేదీ నుంచి పరీక్షలు నిర్వహించనున్నట్లు అంబేడ్కర్ వర్సిటీ అధ్యయన కేంద్రం రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లికార్జున రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలియజేశారు. ఇప్పటికే అభ్యర్థులకు హాల్టికెట్లు అందించామన్నారు. నిర్ణీత గడవుకు 30నిమిషాల ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని సూచించారు. డిగ్రీ థర్డ్ ఇయర్ 5వ సెమిస్టర్ పరీక్షలు మంగళ వారం నుంచి ఈనెల 22వరకు, సెకండ్ ఇయర్ థర్డ్ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 24 నుంచి వచ్చేనెల 2వ తేదీవరకు, ఫస్ట్ ఇయర్ ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలు వచ్చేనెల 4వ తేదీ నుంచి 10వ తేదీవరకు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. అలాగే ఇగ్నో ద్వారా పీజీ, యూజీ, పలు డిప్లొమో కోర్సులలో చేరేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 28వ తేదీలోపు ఇగ్నో వెబ్ సైట్‌లో ఆన్లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలి కోరారు.

## ప్రశాంతంగా ఎన్సీసీ సీ-సర్టిఫికేట్ పరీక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎన్సీసీ గ్రూప్ ప్రధాన కార్యాలయం ఆధ్వర్యంలో



ఎన్సీసీ సీ-సర్టిఫికేట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఆదివారం ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో జరిగిన పరీక్షకు తిరుపతి ఎన్సీసీ రీజియన్ నుంచి యూజీ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఎన్సీసీ విద్యార్థులు హాజరయ్యారు. తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాల నుంచి ఆర్మీ, నావీ, ఎయిర్వింగ్ విభాగాలకు చెందిన సుమారు 2వేలమంది పరీక్షకు హాజరయ్యారు. క్యాడెట్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పకడ్బందిగా చేశారు. పరీక్షలను గ్రూప్ కమాండింగ్ అధికారులు, ఏఎన్వోలు, ఎన్సీసీ అధికారులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కుతూహలమ్మ సేవలు అభినందనీయం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మాజీమంత్రి గుమ్మడి కుతూహలమ్మ సేవలు అభినందనీయమని కుతూహలమ్మ తనయుడు ఆనగంటి హరికృష్ణ అన్నారు. గుమ్మడి కుతూహలమ్మ మూడవ వర్ధంతిని పురస్కరించుకొని వెదురుకుప్పం మండలం పచ్చి కాపలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుతూహలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అత్తూరు భీమశంకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



## దేవస్థానం 1వ గేటు వద్ద కూలైన్‌లో మహిళ మృతి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి దేవస్థానం మొదటి గోపురం కూలైన్లు వద్ద మణెమ్మ అనే భక్తురాలు స్పృహ తప్పి పడిపోయింది. మహిళను తక్షణం చుట్టూ ఉన్నవారు ఆ మహిళను ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌కు తరలించారు. ఆమెని చెకప్ చేయగా హార్ట్ బీట్ లేదని చెప్పడంతో సిపియు చేసిన కూడా ఫలితం లేకపోవడంతో శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. హాస్పిటల్ డాక్టర్లు చెకప్ చేయగా చనిపోయిందని నిర్ధారించారు. మణెమ్మ 45 సంవత్సరాలు చిట్టమూరు మండలం గౌనుగాని పాలెం అని మణెమ్మ బంధువులు తెలియజేశారు.



## భక్తులకు ఉచితంగా ఆటో సదుపాయం

**పలమనేరు మేజర్‌న్యూస్:** గంటావూరు బీసీ కాలనీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉన్న తిరుపతి గంగమ్మ దేవస్థానం నుండి పలమనేర్ రూరల్ మండలంలోని దేవలంపెంట గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా మహా శివుని దర్శించుకోవడానికి ప్రజలకు భక్తులకు ఉచితంగా ఆటో రవాణా ఏర్పాటు చేయడం డాక్టర్ ఆర్ మురుగన్ ఆధ్వర్యంలో 10 ఆటోలకు పూజలు చేసి ప్రారంభించారు. డాక్టర్ ఆర్ మురుగన్ మాట్లాడుతూ గంటఊరు బీసీ కాలనీలో ఉన్న గంగమ్మ దేవస్థానం నుండి మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం నుండి సోమవారం వరకు ఈ ఉచిత ఆటోలలో భక్తులు ప్రయాణించి స్వామి వారిని దర్శించుకోవచ్చని ఆయన తెలిపారు.




## సిఆర్ కండ్రిగలో జల్లికట్టు జోష్

### కోడెగిత్తలను నిలువురించే క్రమంలో పలువురికి గాయాలు
### పట్టీలు దక్కించుకున్న ఆనందంలో యువకులు
### జనసంద్రంగా మారిన సి ఆర్ కండ్రిగ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వెదురుకుప్పం మండలం సిఆర్‌కండ్రిగ గ్రామంలో ఆదివారం జల్లికట్టు వైభవంగా జరిగింది. కోడె గిత్తలు యువకులను చూసి కాలు రూవ్వి రంకేసాయి. కోడెగిత్తలకు అమర్చిన బహుమతులను దక్కించుకోవడానికి యువకులు కుస్తీలు పడ్డారు.గ్రామంలో జరిగిన జల్లికట్టు యువకుల్లో జోష్ ను నింపింది. జల్లికట్టులో పాల్గొనడానికి పలు ప్రాంతాల నుండి కోడెగిత్తలను సిఆర్ కండ్రిగ గ్రామానికి వాహనాల ద్వారా తరలించారు. సిఆర్ కండ్రిగ గ్రామంలో గరుడ పేరుతో కోడెగిత్తలు తరలిరావడం పలువురిని ఆకర్షించింది. కోడేగిత్తల కొమ్ములకు రంగులు పూసి అందంగా అలంకరించారు. కొమ్ములకు వివిధ రకాల ఆకృతులతో కూడిన చెక్కపట్టీలను కట్టారు. కొన్ని కోడెగిత్తలకు బహుమతులను ప్రకటించారు. గ్రామం మధ్యలో అల్లెను ఏర్పాటు చేశారు. అల్లెకు ఇరువైపులా యువకులు బారులు తీరారు. అల్లే నుండి పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ కోడెగిత్తలను జనం పైకి వదిలారు. జనాన్ని చూసి కోడెగిత్తలు కాలు రూవ్వి జనం పైకి పరుగులు తీసాయి. కోడెగిత్తలను నిలువురించడానికి యువకులు పడరాని పాట్లు పడ్డారు. కోడే గిత్తలను నిలువురించే ప్రయత్నంలో కొంతమంది కిందపడి గాయపడ్డారు. కొన్ని కోడెగిత్తలు యువకుల చేతికి చిక్కకుండా పరుగులు తీసాయి. మరికొన్ని కోడెగిత్తలు యువకుల చేతికి చిక్కి బిక్కుమన్నాయి. బహుమతులను దక్కించుకున్న యువకులు కేరింతలు కొడుతూ వెనుతిరిగారు. జల్లికట్టును వీక్షించడానికి తిరుపతి, రామచంద్రాపురం, కార్వేటి నగరం, చంద్రగిరి, శ్రీరంగరాజుపురం, పెనుమూరు మండలాల నుండి జనం తరలివచ్చారు. దీంతో సిఆర్ కండ్రిగ గ్రామం జన సందడిగా మారింది. జల్లికట్టును వీక్షించడానికి కొంత మంది చెట్లను, మిద్దెలను ఆశ్రయించాల్సి వచ్చింది.



## సెలూన్ షాపులకు విద్యుత్ రాయితీ నిధులు కేటాయించడం హర్షణీయం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లోని నాయి బ్రాహ్మణుల జీవితాల్లో వెలుగులు నింపేలా వారికి ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ సీఎం నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్‌లో నిధులు మంజూరు చేసినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయిబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం కృతజ్ఞతలు తెలియజేశారు. నాయిబ్రాహ్మణులకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా విద్యుత్ రాయితీ అమలుకు రూ. 50 కోట్లు కేటాయించడం హర్షణీయమన్నారు. అలాగే బీసీల సంక్షేమానికి బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చి వారి అభివృద్ధికి, సంక్షేమాని బాటలు వేయడం కూటమి ప్రభుత్వం లోనే సాధ్యమైందన్నారు. ఇందుకు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితకి కూడా నాయిబ్రాహ్మణుల తరపున రుద్రకోటి సదాశివం కృతజ్ఞతలు తెలియజేశారు.



## శివనామస్మరణతో మారుమ్రోగిన శివాలయాలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వెదురుకుప్పం మండలంలోని పలు శివాలయాలు శివనామస్మరణతో మారు మోగాయి. భక్తులు తెల్లవారుజామునే స్నానాలు ఆచరించి శివాలయాలకు చేరుకున్నారు. పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకున్నారు. ఉపవాసాలు ఉన్నారు. శివాలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పగలు హరికథ కాలక్షేపాలను నిర్వహించారు. రాత్రులందు వీధి నాటకాలను ప్రదర్శించారు. మండలంలోని మాంబేడు పంచాయతీ డిఆర్ అండ్ కండ్రిగ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండమల్లేశ్వర స్వామి ఆలయంలో భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పోలీసులు గట్టి భద్రతా చర్యలను చేపట్టారు. తిరుమలయ్య పల్లి, ముతాలం, సి ఆర్ కండ్రిగ, చవటగుంట, బ్రాహ్మణపల్లి సమీపంలోని సిద్దేశ్వర కొండ ఆలయాలు భక్తులతో నిండిపోయాయి.



## భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

### శివ నామస్మరణలతో మారుమ్రోగిన ఆలయాలు
### ఉదయం నుంచి ఆలయాల్లో బారులు తిరిన భక్తులు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** సృష్టి లయకారుడైన శివునికి అత్యంత ప్రీతపాత్రమైన శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. చంద్రగిరి మండలంలో ప్రజలు భక్తిశ్రద్ధలతో శివరాత్రి వేడుకలను నిర్వహించుకున్నారు. ఉదయం నుంచి శివనామస్మరణలతో ఆలయాలు మారు మ్రోగాయి. భక్తులు శివ దర్శనం కోసం పలు ఆలయాలు బారులు తీరారు. ఆ భోళాశంకరుని అభిషేకించి, లక్షబిల్వ పత్రాలతో పూజించి, శివనామస్మరణ చేస్తూ భక్తులు పులకించిపోయారు. చంద్రగిరి మండలం, తొండవాడ సమీపంలోని స్వర్ణముఖి నది తీరాన వెలసిన ముక్కోటి వద్ద వెలసివున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో, చంద్రగిరి పుట్టాలమ్మ ఆలయంలో, శేషాపురం సమీపంలోని శేషాచల లింగేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని వైభవంగా నిర్వహించారు. హర.. హర.. మహాదేవ ' అంటూ భక్తుల శివనామస్మరణతో శివాలయం మార్మోగింది. అందంగా ముస్తాబైన శివాలయానికి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తెల్లవారుజామునుండే భక్తుల శివాలయాలకు పోటెత్తారు. శివుడికి అత్యంత ప్రీతి పాత్రమైన శివరాత్రి రోజు పరమశివుడ్ని దర్శించుకోడానికి, మొక్కులు తీర్చుకోడానికి క్యూ కట్టారు. శివుడికి అభిషేకం చేయించి తమ భక్తి శ్రద్ధలను చాటుకున్నారు. శివాలయంలో మూడు రోజులపాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా పండుగ ఉత్సవాలు, తిరణాలు జరిగాయి. శివరాత్రి రోజు చాలామంది ఉపవాసాలు ఉండి స్వామివారిని పూజించడం ఆచారం.మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం,సాయంత్రం స్వామివారి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు.ఉదయం 6 నుండి మధ్యాహ్నం సాయంత్రం 9 గంటల వరకు స్వామివారి సన్నిధి భక్తులతో కిటకిటలాడింది.





# శివనామస్మరణతో మార్మోగిన శ్రీకాళహస్తి



**మొదటిపేజీ తరువాయి**

స్వామి అమ్మవార్లను దర్శించుకున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, సుధీర్ రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు స్వామి అమ్మవాలను దర్శించుకున్నారు, బందో బస్తు పర్యవేక్షణలో తిరుపతి జిల్లా ఎస్పీ, ప్రత్యేక అలంకం ణలు, ఈ సందర్భంగా కూలైన్లు పరిశీలించారు, మహాశివరాత్రి సందర్భంగా శివయ్య భక్తులు సాయంత్రం వరకు లక్షమంది దర్శనం చేసుకున్నట్లు తెలుస్తుంది. ఇంకా భక్తులు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఈవో టి బాపిరెడ్డి చక్కటి ఏర్పాట్లు చేశారు. సామాన్యులకు శీఘ్ర దర్శనం కల్పించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం సన్నిధి శివ నామస్మరణతో మార్మోగింది.

**అడుగడుగునా అన్నదానాలు.. సేవా కార్యక్రమాలు**

స్వర్ణముఖి నదిలో ముక్కోటి దేవతలకు తమ తల్లిదండ్రులు పిండ ప్రదానాలు చేశారు. దక్షిణ కాశి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్, తిరుపతి జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు, ఆదేశాలతో శ్రీకాళహస్తి దేవస్థానం అధికారులు సమన్వయంతో చక్కటి ఏర్పాట్లు చేశారు. వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాదాలతో పాటు పూలైన్లలో ఉన్న భక్తులకు వాటర్ బాటిల్స్, బిస్కెట్స్, మజ్జిగలు ఉచిత సేవకులు ద్వారా నిరంతరం పంపిణీ నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలల్లో భాగంగా నేడు శివరాత్రి సందర్భంగా వచ్చిన భక్తులందరూ సర్వ దర్శనంతో స్వామి అమ్మవార్లను దర్శించుకోవడం జరిగింది. అన్ని కూలైన్లు వద్ద శ్రీకాళహస్తి పోలీసులు ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేకంగా నిఘా ఏర్పాట్లు చేశారు. సామాన్య భక్తులకు, ప్రత్యేక కులైన్లు ఏర్పాటు చేసి శీఘ్ర దర్శనం ఏర్పాట్లు చేశారు, విఐపిలకు ప్రత్యేక కూలైన్లు ఏర్పాటుచేసి దర్శనం భాగ్యం కల్పించారు. ప్రసాదాలు, పులిహోర భక్తులకు ఏర్పాట్లు చేశారు. మహిళలకు పసుపు కుంకుమ ఇవ్వడం జరిగింది, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఈవో టీ బాపిరెడ్డి, చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, దేవస్థానం అధికారులు, వివిధ డిపార్ట్మెంట్లు అధికారులు డ్యూటీలలో వారి బాధ్యతలను నిర్వర్తించారు.








# కపిలేశ్వరాలయంలో వైభవంగా వేడుకలు

**- భక్తజనోహం మధ్య భోగితేరు ఊరేగింపు**







**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినం ఆదివారం ఘనంగా ప్రారంభమైం. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా క్యూలైన్లు, చలువపంళ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ఆలయంలో ఉదయం 6 గంటలకు సర్వదర్శనం ప్రారంభమైం. పెద్దసంఖ్యలో భక్తులు శ్రీ కపిలేశ్వరస్వామివారిని, శ్రీకామాక్షి అమ్మవారిని దర్శించుకున్నారు.వేడుకగా భోగితేరు ఊరేగింపు... బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు భోగితేరు ఊరేగింపు వేడుకగా జరిగిం. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో రథోత్సవాన్ని కోలాహలంగా నిర్వహించారు. ఆత్మ థకుడు. శరీరమే రథం. బుద్ధి సారథి. మనస్సు పగ్గం. ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూలశరీరం వేరని, సూక్ష్మ శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. ఆ తరువాత ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అర్చకులు స్నపనతిరుమంజనం నిర్వహించారు. శ్రీసోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి దేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు. స్వామి, అమ్మవార్లకు ఉపచారాలు నిర్వహించారు. ఫిబ్రవరి 16న శివపార్వతుల కల్యాణం... శ్రీ కామాక్షి సమేత కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి మరుసటి రోజైన సోమవారం శివపార్వతుల కల్యాణమహోత్సవం జరుగనుంది. సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు ఆర్జితసేవగా ఈ కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తారు. గృహస్తులు(ఇద్దరు) అప్పటికప్పుడు రూ.500 చెల్లించి టికెట్ కొనుగోలు చేసి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ చంద్రశేఖర్, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మార్మోగిన మొగిలి దేవాలయం







**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** మహాశివరాత్రి పండుగ సందర్భంగా ప్రముఖ శైవ క్షేత్రం మొగిలి దేవాలయం శివ నామస్మరణతో మారు మోగింది. ఆదివారం మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని బంగారు పాళ్యం మండలం మొగిలి గ్రామంలో వెలసి ఉండు శ్రీ కామాక్షి సమేత మొగిలిశ్వర స్వామికి ఉదయం ప్రత్యేక పూజలు చేపట్టి భక్తులకు దర్శనం గావించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. తొలత స్వయంభుగ వెలసి ఉండు మొగులేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు చేపట్టారు, అనంతరం సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం గావించారు. పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద రావు ఆలయ కార్య నిర్వాహణాధికారి పెంచల కిషోర్ ఆలయ అర్చకులు పట్టు వస్త్రాలను మొగిలి శ్వర స్వామికి సమర్పించారు. జికెసి కళ్యాణమండపం యాజమాన్యం రఘు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పడాల్ పాల్గొని పలువురు భక్తులకు అన్నదానాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప దని అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నదానం చేయడంలో ఉన్న తృప్తి దేనిలోను ఉండదని అన్నారు.

# భక్తుల మనోరథాన్ని అధిరోహించిన దేవదేవుడు

**పండుగ వాతావరణంలో రథోత్సవం**





**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వం స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన ఆదివారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు రథాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 7.45 గం.లకు శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామివారి రథోత్సవ మహోత్సవం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, గోవింద నామస్మరణల మధ్య స్వామివారి రథం నాలుగు మాడ వీధులలో మహా వైభవంగా రథయాత్ర సాగింది. రథోత్సవం సందర్భంగా భక్తుల సందడి, విశ్వాసం, ఆనందోత్సాహాలు ప్రత్యేకంగా కనిపించాయి. "గోవిందా... గోవిందా..." అంటూ నినాదాలు చేస్తూ రథాన్ని లాగిన భక్తులు, తమ కోరికలు నెరవేరాలని ప్రార్థించారు. దేవదేవుడి దివ్య దర్శనం కోసం చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రథోత్సవంలో ఎస్ఇ మనోహరం, ఆలయ ప్రత్యేక అధికారి మరియు సిపిఆర్వో డా. టి.రవి, ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, వీజీవో సురేంద్ర, ఏఈవో గోపినాథ్, కంకణభట్టర్ బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**ఫిబ్రవరి 16న చక్రస్నానం :** శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరిరోజైన సోమవారం ఉదయం చక్రస్నానం వైభవంగా జరుగనుంది. ఇందులో భాగంగా ఉదయం 9.00 గం.ల నుండి 09.55 గం.ల మధ్య వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 9.55 గం.లకు ఆలయం ఎదురుగా గల పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు శాస్త్రోక్తంగా చక్రస్నానం జరుగనుంది.

# అశ్వవాహనంపై కల్కి అవతారంలో కల్యాణ శ్రీనివాసుడు



**చంద్రగిరి మేజర్ న్యూస్** ఓవైపు శివరాత్రి, మరి వైపు కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి వాహన సేవకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి కర్పూర నిరాజనాలు సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. కళ్యాణ వెంకటేశ్వర స్వామి అశ్వవాహనపై కొలువై కల్కి అవతారంలో భక్తులను అనుగ్రహించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో 8వ రోజు ఆదివారం రాత్రి 7 గంటలకు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి కల్కి అలంకారంలో అశ్వవాహనంపై విహరించి భక్తులను అనుగ్రహించారు. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తున్నాయి. స్వామి అశ్వవాహనాదిరూఢుడై కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తూ కలిదోషాలకు దూరంగా ఉండాలని, తన సంకీర్తనలు చేసి తరించాలని ప్రబోధిస్తున్నారు. వాహనసేవలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, కంకణ బట్టర్ బాలాజీ రంగాచార్యులు, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధనశేఖర్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

# అభివృద్ధి, సంక్షేమ భవిష్యత్‌కు బ్లూ ప్రింట్ బడ్జెట్-విజన్ 2047 : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోట్లాదిమంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విజన్ డాక్యుమెంట్ బడ్జెట్ అని ఎంఎల్‌ఏ డాక్టర్ పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాటల కోసం కాకుండా ప్రగతి కోసం ఏర్పాటు చేసిన బడ్జెట్ ఇది అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు స్పష్టమైన దశ, దిశను చూపే విధంగా బడ్జెట్ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్‌ను కూటమి ప్రభుత్వం రూపొందించడం జరిగిందన్నారు. ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు వచ్చేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. బడుగు బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యంగా వ్యవసాయం, పారిశ్రామిక, సాగునీటి, విద్య, వైద్యం, టూరిజం, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమం రంగాలను బలోపేతం చేసే విధంగా ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. అన్ని వర్గాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ఎన్నడూలేని విధంగా మూలధన వ్యయానికి రూ.53,915 కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి అద్దం పడుతుందన్నారు. గత ఏడాది బడ్జెట్లో రూ.300 కేటాయించి మామిడి, ఉల్లి, కోకో, పొగాకు రైతులకు కేటాయింపులకు మించి రూ.1200 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి కింద ఆదుకోవడం జరిగింది. ఈ ఏడాది కూడా రూ.500 కోట్లు కేటాయించి రైతులకు అండగా నిలబడడం జరిగిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఈ ఏడాది బడ్జెట్లో రూ.18,224కోట్లు కేటాయించడం జరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే రూ.4 వేల కోట్లు అధికంగా కేటాయించడం జరిగింది. పేదవారి సొంత ఇంటికల నెరవేర్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. గత ఏడాది బడ్జెట్లో రూ.2 వేలకోట్లు కేటాయిస్తే, ఈ ఏడాది రూ.6,357 కోట్లు కేటాయించడం జరిగింది.



సంక్షేమానికి గత ఏడాది రూ.41,726 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది రూ.53,190 కోట్లు కేటాయించారు. అన్నివర్గాల సమగ్ర సంక్షేమానికి పునాది వేసేలా నిధులు కేటాయించడం జరిగింది. బీసీల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా రూ.51,021 కోట్లు, ఎస్సీ సంక్షేమం కోసం రూ.20,644 కోట్లు, ఎస్టీ సంక్షేమం కోసం రూ.9,190 కోట్లు, మైనారిటీ సంక్షేమం కోసం రూ.6,090 కోట్లు, మహిళ, శిశు, వికలాంగుల సంక్షేమానికి రూ.4,582కోట్లు మొత్తం సంక్షేమానికి రూ.91,527కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇంత భారీగా సంక్షేమానికి నిధులు కేటాయించిన దాఖలాలు లేవన్నారు. ఈడబ్ల్యుఎస్ సంక్షేమానికి రూ.10,669కోట్లు కేటాయించారు. సాంఘికసంక్షేమానికి రూ.11,118 కోట్లు కేటాయించారు.పాఠశాల విద్యకు రూ.32,308 కోట్లు కేటాయించడం విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యతకు అద్దం పడుతుంది. మౌలిక వసతుల కల్పనకు రూ.1500కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,567 కోట్లు, నైపుణ్యాభివృద్ధికి రూ.1,232 కోట్లు కేటాయించడమైంది. ఎన్టీఆర్ భరోసా పింఛన్‌కు రూ.27,719 కోట్లు కేటాయించారు. పంచాయితీరాజ్ శాఖకు రూ.22,942 కోట్లు కేటాయించడమైనది. వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ రూ.11 వేల కోట్లు ప్రభుత్వమే ఇస్తుంది. ఆక్వా రంగంలో విద్యుత్ సబ్సిడీగా రూ.890 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. గృహనిర్మాణ శాఖకు రూ.6,357 కోట్లు కేటాయించడమైనది. వైద్యశాఖకు రూ.19,306 కోట్లు కేటాయించడమైనది. పౌర సరఫరాలకు రూ.3,821 కోట్లు కేటాయించడమైనది. ఆరోగ్య రంగానికి రూ.19,306 కోట్లు కేటాయించారు. పురపాలక శాఖకు రూ.14,538 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకానికి రూ.6600 కోట్లు, కేటాయించినట్ల తెలిపారు. గత ప్రభుత్వం 12.3% వడ్డీతో అప్పులు చేయగా, కూటమి ప్రభుత్వం దానిని 9%కు తగ్గించడం జరిగిందన్నారు. కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకు 20 లక్షల నుండి 45 లక్షల వరకు ఉచిత బీమా కవరేజ్ కల్పించే గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రారంభించాం. కోర్టు భవనాలు, నివాస గృహాల నిర్మాణానికి, న్యాయ వ్యవస్థకు రూ.349 కోట్లు కేటాయించడమైనది. 100 కొత్త కోర్టులను కూడా ఆమోదించడమైనది. మున్సిపల్ పట్టణాభివృద్ధికి రూ.14,539 కోట్లు కేటాయించడమైనది. కూటమి ప్రభుత్వం వివిధ కేటగిరిల్లో 30,607 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసింది. కార్మిక శాఖకు రూ.735 కోట్లు, విద్యుత్ రంగానికి రూ. 13,934 కోట్లు కేటాయించారు. ప్రతి ఏడాదికి మార్పు వచ్చేలా అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి చోటుచేసుకునేలా బలహీనవర్గాల జీవన ప్రమాణాల్లో మార్పు జరిగేలా బడ్జెట్ను రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. విజన్ 2047 లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ వ్యవసాయం, సాగునీటి రంగం, విద్య, వైద్య రంగాలను బలోపేతం చేస్తూ యువతకు ఉపాధినిచ్చే పెట్టుబడులను ఆకర్షిస్తూ బడ్జెట్ రూపొందించిన ప్రభుత్వానికి మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

## అణగారిన వర్గాల ఐక్యమత్యంతో హక్కులు సాధించాలి

**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** అణగారిన వర్గాల ఐక్యమత్యంతో హక్కులు సాధించవచ్చు అని




మూఢనమ్మకాల నిర్మూలన సంస్థ దళిత ఉద్యమ నేత బైరి నరేష్ అన్నారు ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని 49 కొత్తపల్లి మిట్ట దీపిక కళ్యాణ మండపంలో మునికృష్ణ అధ్యక్షతన జరిగింది. 49 కొత్తపల్లి మెట్ట లోనే అంబేద్కర్ విగ్రహానికి భారీ పూలమాల వేసి అక్కడి నుంచి ర్యాలీగా సభకు చేరుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన దళితుల తలరాతలు మాత్రం మారలేదన్నారు చదువుతూనే ఆర్థిక సమానత్వం సాధించగలమని దీనిని ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు ప్రతి ఒక దళితుడు అంబేద్కర్, పూలే,కాన్సిరాం పెరియార్ వంటి మేధావుల పుస్తకాలను చదివి దళిత హక్కులకై పోరాడాలన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం అదిలాబాద్ డిప్యూటీ కలెక్టర్ ప్రకాష్ రావు హైకోర్టు అడ్వకేట్ నవయాన్ తమిళనాడు పెరియర్ సంఘ అధ్యక్షులు చంద్రశేఖర్ కేర్‌సంస్థ అధ్యక్షుడు పాల్ డెవిట్ రామాంజనేయులు, ప్రభాకర్, ముత్యాలు శివరాం బాబు ఏకాంబరం ముత్తుగన్ రాజేంద్రన్, దొరస్వామి, పరదేశి, విజయ్ కుమార్ గురునాథం జైపాల్ రాజేంద్రన్ పాల్గొన్నారు.

## రానున్నది జగనన్న ప్రభుత్వం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రానున్నది జగనన్న ప్రభుత్వం అని గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ కోలార్ ప్రకాష్ అన్నారు. వెదురుకుప్పంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ విధానం సామాన్య ప్రజలకు ఉపయోగకరంగా లేదని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఆయన చంద్రబాబు ప్రభుత్వాన్నినిలదీశారు. ఎన్నికల హామీలను నెరవేర్చడంలో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని ఆశ చూపించి



రెండేళ్లు సమీపిస్తున్నాఇంతవరకు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి న్యాయం చేకూరిందని, జగనన్న ఎక్కడ సమావేశాలు నిర్వహించినాప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారని, దీనిని బట్టి రానున్నది జగనన్న ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు.

## శ్రీకాళహస్తి ప్రజలకు నేడు ఉచిత దర్శనం : ఈఓ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం, శ్రీకాళహస్తి పట్టణం ప్రజలకు శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం అధికారులు సోమవారం ఉచిత దర్శనం ఏర్పాటు చేయడమైనది అని ఈవో టి.బాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని స్థానిక భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## అశ్వవాహనంపై కొలువైన మూలస్థాన ఎల్లమ్మ

**చంద్రగిరి మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా చంద్రగిరి గ్రామదేవత మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో విశేషంగా పూజలు నిర్వహించారు. అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి నిత్యకైంకర్య చర్యలను చేపట్టారు. అనంతరం అమ్మవారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు పెరుగు తేనె నెయ్యి ఇతర సుగంధ పరిమళ ద్రవ్యాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారు అశ్వ వాహనంపై కొలువై భక్తులకు దర్శన



భాగ్యం కల్పించారు. కోలాటాలు చెక్కభజనలు భక్తుల సంకీర్తనతో కోలాహలంగా వాహన సేవ నిర్వహించారు. చంద్రగిరి పురవీధుల్లో ఊరేగుతూ అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు అమ్మవారికి కర్పూర నీరాజనాలు సమర్పించారు. దీప దూప నైవేద్యాల సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, భక్తులు పాలకమండలి సభ్యులు అధికారులు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రసన్న పార్వతి సమేత జలకంఠేశ్వర స్వామి మహాశివరాత్రి మహోత్సవ వేడుకలు

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** చిత్తూరు రూరల్ మండలం పాలం తోపు సమీపంలోని అరతల పాయకట్టులో ఉన్న ప్రసన్న పార్వతి సమేత జలకంఠేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి 9వ వార్షిక మహోత్సవ వేడుకలుభక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకాలు, మహా మంగళహారతి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో తగిన ఏర్పాట్లు చేసి, భజన కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పారు. ఆలయ అర్చకులు ధర్మకర్త రామ్మోహన్ మాట్లాడుతూ, సుమారు 300 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ప్రాచీన శివాలయంలో మహాశివరాత్రి రోజున ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. ప్రతిరోజూ నిత్య పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి భక్తులు ఆలయాన్ని సందర్శించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. మహా శివరాత్రి మహోత్సవం సందర్భంగా భక్తులకు



అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్‌దీపాలతో సుందరంగా అలంకరించడంతో ఆలయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సుదర్శన్, ఆలయ నిర్వహకులు దామోదరం నాగరాజు నాయుడు, కృష్ణమూర్తి, మురుగయ్య పాల్గొన్నారు.

## రేపటి నుంచి సీబీఎస్ఈ ప్లస్-2 పరీక్షలు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జిల్లాలో సెంట్రల్ సిలబస్ సీబీఎస్ఈ 12వ తరగతి (ప్లస్-2) చదువుతున్న విద్యార్థులకు మంగళవారం నుంచి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. తిరుపతి కేంద్రంగా మూడు పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఏప్రిల్ 10వరకు జరగనున్న పరీక్షలకు జిల్లాలో సుమారు 3,655 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు సమాచారం.

## పాకాల ఈశ్వరుని గుట్టపై ఘనంగా శివరాత్రి వేడుకలు

**పాకాల. మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం లోని ఈశ్వరుని కొండపై ఘనంగా మహాశివరాత్రి వేడుకలు నిర్వహించారు ఈశ్వరుని కొండకి ఒక ప్రత్యేకమైన విశేషము ఉందని ఈశ్వరుడిని కొండపై నుంచి పాకాల లోని ఎంతో ప్రఖ్యాతి గాంచిన శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయం కనిపిస్తుంది అక్కడి నుంచి పరమేశ్వరున్ని దర్శించి అక్కడి నుంచి శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడిని దర్శించడం వల్ల కోర్కెలు తీరుతా యని అక్కడి భక్తుల నమ్మకం ప్రతి సంవత్సరం భక్తులు పెరుగుతున్నారని ఎవరైనా దాతలు ముందుకు వచ్చి గుడి అభివృద్ధి చేయాలని అక్కడి గ్రామస్తులు కోరుతున్నారు. మహాశివరాత్రి సందర్భంగా అక్కడి ధర్మకర్తలు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.



## మూట్ కోర్టు పోటీలలో మెరిసిన అంబేడ్కర్ లా కళాశాల

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:**



కేరళ తిరువనంతపురం వేదికగా జరిగిన 35వ కేరళ లా అకాడమీ మూట్ కోర్ట్ పోటీ -2026లో తిరుపతిలోని డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ లా కళాశాల ప్రతిభను చాటుకుంది. ఇందులో భాగంగా జరిగిన పోటీలలో అంబేద్కర్ లా కళాశాలలో బీఏఎల్ఎల్బీ 7వ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థి ఎన్ యశ్వంత్ వర్మ అసాధారణ ప్రతిభ కనబరచి ఉత్తమ న్యాయవాద విద్యార్ధి ట్రోఫీతో పాటు ఉత్తమ మ్యూటర్ ఎవర్ రోలింగ్ ట్రోఫీని కైవసం చేసుకున్నాడు. దేశ వ్యాప్తంగా 77 కళాశాలల నుంచి 250 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన యశ్వంత్ వర్మను కళాశాల ఛైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి, ప్రిన్సిపల్, అధ్యాపకులు, తోటి విద్యార్థులు ప్రశంసల వర్షం కురిపించారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ..ఇద్దరు మృతి

### ఇద్దరికి తీవ్ర గాయాలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి చంద్రగిరి మండలం





అయితే పల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఎలా ఉన్నాయి. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం పనపాకం సమీపంలోని బోడిగుట్ట వారి పల్లికి చెందిన భూపాల్ , మరో వ్యక్తి తిరుపతి నుంచి ఇంటికి వెళుతున్నారు. అదేవిధంగా ఎల్లంపల్లి కి చెందిన మల్లికార్జున చిత్తూరు నుండి ఎల్లంపల్లి కి వెళ్లేందుకు సర్వీస్ రోడ్లో వస్తున్నారు. ఈ క్రమంలో రెండు ద్విచక్ర వాహనాలు అయితే పల్లి సమీపంలో ఢీకొనడంతో బోడిగుట్ట వారి పల్లికి చెందిన భూపాల్(40) ఎల్లంపల్లి కి చెందిన మల్లికార్జున (24)లకు తీవ్ర గాయాలై మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని 108 సిబ్బంది చంద్రగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. చంద్రగిరి పోలీసులు సంఘటనా స్థలం చేరుకొని మృతదేహాలను ఆసుపత్రికి శవ పరీక్షల కోసం తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల కేంద్రమైన



చిట్టమూరులోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మహాశివరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, పిఏసిఎస్ అధ్యక్షులు గుండుబోయిన కస్తూరయ్య యాదవ్, అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, పలువురు నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లకు పూజలు నిర్వహించి, ఆశీర్వచించి, తీర్థప్రసాదాలను అందజేశారు.

## స్వర్ణగిరి మల్లప్ప కొండపై ప్రత్యేక పూజలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** గుడుపల్లి మండలంలోని స్వర్ణగిరి మల్లప్ప కొండపై వెలసిన శ్రీ ఉమా మల్లేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొని స్వామివారిని దర్శించు కున్నారు. ఆలయంలో భక్తుల సమక్షంలో మహాశివలింగానికి ఎమ్మెల్సీ స్వయంగా అభిషేకం నిర్వహించి ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం కుప్పం నియోజక వర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పరమశివుడిని ప్రార్థించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. రాత్రి వేళల్లో భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భజనలు, హరినామ సంకీర్తనలు, శైవభక్తి గీతాలతో ఆలయ పరిసరాలు శివనామస్మరణతో మార్మోగాయి. పూజా కార్యక్రమాల నిర్వహణకు ఆలయకమిటీ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు సహకరించగా, భక్తులకు అవసరమైన ఏర్పాట్లు సమకూర్చినట్లు నిర్వాహకులు తెలిపారు.







## సంస్కృతి వర్సిటీలో మహాశివరాత్రి వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో మహాశివరాత్రి వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు గోవృషభ పూజతో వేడుకలు ప్రారంభించారు. అలాగే ఉదయం 6:30 గంటలకు శ్రీవిశ్వనాథ స్వామివారి పూజ చేపట్టి తదుపరి వేదఘోషల మధ్య భక్తి భావంతో ఘనమైన రుద్రాభిషేకం వైభవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జిఎస్ఆర్.కృష్ణమూర్తి స్వయంగా రుద్రాభిషేకాన్ని నిర్వహించి, ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు నిర్వహించారు. ఇందులో భాగంగా వేదమంత్రాల నినాదాలతో, భక్తి భావంతో నిండిన ఈ వేడుకలో అధ్యాపకులు, సిబ్బంది సమిష్టిగా పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. భారత దేశపు సాంప్రదాయ, ఆధ్యాత్మిక వారసత్వాన్ని పరిరక్షించి, ప్రోత్సహించాలనే విశ్వవిద్యాలయ నిబద్ధతను ప్రతిబింబించింది. సర్వలోక శాంతి, సామరస్యము ఆధ్యాత్మిక అభ్యుదయంకోసం ప్రార్థనలతో ఈ వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో వేద-వేదాంగ విభాగ డీన్ ప్రొఫెసర్ కృష్ణేశ్వర్ ఝా, యోగ విజ్ఞాన విభాగాధిపతి డాక్టర్ తపన్ కుమార్ ఘరై, యోగ విజ్ఞాన విభాగ ఆచార్యులు డాక్టర్ టి.శివకుమార్ శారీరక విద్య విభాగానికి చెందిన డాక్టర్ సేతురాం విశ్వవిద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు.




## శివనామ స్మరణతో మార్మోగిన మొగిలి దేవాలయం

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పండుగ సందర్భంగా ప్రముఖ శైవక్షేత్రం మొగిలి దేవాలయం శివనామస్మరణతో మారు మోగింది. ఆదివారం మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని బంగారు పాళ్యం మండలం మొగిలి గ్రామంలో వెలసి ఉండు శ్రీ కామాక్షి సమేత మొగిలిశ్వర స్వామికి ఉదయం ప్రత్యేక పూజలు చేపట్టి భక్తులకు దర్శనం గావించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. తొలత స్వయంభుగ వెలసి ఉండు మొగులేశ్వరస్వామికి ప్రత్యేకాభిషేకాలు చేపట్టారు. అనంతరం సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం గావించారు. పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆలయ కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ ఆలయ అర్చకులు పట్టు వస్త్రాలను మొగిలి శ్వర స్వామికి సమర్పించారు. జికెసి కళ్యాణమండపం యాజమాన్యం రఘు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పడాల్ పాల్గొని పలువురు భక్తులకు అన్నదానాన్ని పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప దని అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నదానం చేయడంలో ఉన్న తృప్తి దేనిలోను ఉండదని అన్నారు.







# నేడు 'డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి'



**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు సోమవారం (16వ తేదీన) ఉదయం 10:00 గం॥ల నుంచి మధ్యాహ్నం 12:30 గం॥ల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు,నెల్లూరు,కడప, అన్నమయ్య,కర్నూలు,నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 గం॥ల వరకు 'డయల్ యువర్ ఎస్ఈ' కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చునని తెలియజేశారు. తిరుపతి: 8712652679, చిత్తూరు: 7993147979 నెల్లూరు: 08612320427 అన్నమయ్య: 9440817449 కడప: 08562242457 కర్నూలు: 7382614308 నంద్యాల: 7382618976 అనంతపురం: 9154790350 శ్రీసత్యసాయి: 9963707847 ఈ సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# అంగరంగ వైభవంగా కేశవరం శ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి శివరాత్రి ఉత్సవాలు



**కోట, మేజర్ న్యూస్** కోట మండలంలోని కేశవరం గ్రామములో శివతోటలో వెలసిన శ్రీ బ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుచున్నాయి. అందులో ఈరోజు ఉదయం 11.00 గంటలకు స్వామి-అమ్మవారల కళ్యాణం కనులవిందుగా జరిగింది. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.సాయంత్రం 4.00 నుండి 8.00 గంటల వరకూ దాతలు బహూకరించిన స్వామి-అమ్మ వారల నూతన ఉత్సవ విగ్రహాల ను కేశవరం గ్రామంలో మంగళ వాయిద్యాలతోటి, పండరి భజనలతోటి ఊరేగించి, భక్తులకు స్వామి-అమ్మ వారల దర్శనం భాగ్యం కలిగించడం జరిగింది. తదుపరి పండరి భజన కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమములు, తెల్లవారు ఝామున అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు విగ్రహాల రఘురామాచారి దంపతులు. గ్రామపంచాయతీ పెద్దలు శ్రీరామ్ గురుస్వామి, ఉలవకాయల ప్రసాద్,ముమ్మడి సుబ్బయ్య, ముమ్మడి శ్రీనివాసులు, ఇరగరాజు నాగేశ్వరావు మరియు కేశవరం గ్రామ శివ భక్తులు. వివిధ ప్రాంతాల శివ భక్తులు పాల్గొనడం జరిగింది.



# కన్నుల పండగల శివరాత్రి ఉత్సవాలు

**వాకాడు, మేజర్ న్యూస్** వాకాడు మండలం లోని మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం పంట్రంగం గ్రామంలోని వెలసివున్న శ్రీ కామాక్షి దేవి సమేత పాండురంగేశ్వర స్వామి ఆలయంలోని విశేష పూజల్లో పాల్గొన్న దేవస్థానం ఆలయ చైర్మన్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, కామాక్షి దేవి సమేత పాండురంగేశ్వర స్వామి ఆలయంలోని ప్రముఖులు టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, శివ కోట రెడ్డి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, కుంచా విజయ రత్నం, ఉపసర్పంచ్ వెంకటరత్నం, లకు చైర్మన్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. శ్రీ కామాక్షి దేవి సమేత పాండురంగేశ్వర స్వామి ఆలయంలో చైర్మన్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, ఈవో పెంచల వరప్రసాద్ లు మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం ఆదివారం ఉదయం నుండి రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించారని, వచ్చినటువంటి భక్తులకు అభిషేకాలు పాలభిషేకాలు కార్యక్రమాలు జరిగాయని అన్నారు, కన్నుల పండుగలా శివరాత్రి ఉత్సవాలు జరిగాయన్నారు, ఆలయం ప్రాంగణంలోని విద్యుత్ దీపాలంకారంలో ప్రత్యేకంగా ఆకర్షణగా,భక్తులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, రాత్రికి భక్తులకు, ప్రజలకు వినోదం కోసం సినిమా సింగర్స్ తో పాటకచేరి ఉందన్నారు.